విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 14 ఏప్రిల్ 2024 8పేజీలు



## నేడు శ్రీకాళహస్తికి వై.ఎస్.షర్మిలారెడ్డి రాక

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆదివారం శ్రీకాళహస్తికి రానున్నట్లు 'ఇండియా' కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఉదయం 9గంటలకు శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండు కూడలిలో గల భారత రాజ్యాంగ నిర్మాల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారని రాజేష్ నాయుడు తెలిపారు. అనంతరం అక్కడ నుంచి ర్యాలీగా శ్రీకాళహస్తి పట్టణంలోని భేరివారిమండనపం వద్దకు వైఎస్ షర్మిలారెడ్డి చేరుకుంటారన్నారు. అక్కడ ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే సభలో షర్మిల ప్రసంగిస్తారన్నారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలతో పాటు శ్రీకాళహస్తి పరిసర ప్రాంత వాసులు ఈ సభకు స్వచ్ఛంధంగా హాజరై విజయవంతం చేయాలని డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు విజ్ఞప్తి చేశారు.

# మిర్చి ఘాటుతో కన్నీరు

## రైతుల కష్టాలు వర్ణనాతీతం

## 'గిట్టుబాటు' కాలేదంటున్న అన్నదాతలు

*విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :* జిల్లాలో తూర్పు ప్రాంతాల్లో మిర్చి పంట రైతుల కంట కన్నీరు పెట్టిస్తోంది. ఆరుగాలం కష్టపడిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాలేదని రైతన్నలు ఆవేదన చెందుతు న్నారు. రైతుల కష్టాలు వర్ణాతీతం మండలంలో వాణిజ్య పంటలలో భాగంగా వ్యవసాయ రైతులు మిరప పంట సాగు చేశారు.ఆరుగాలం శ్రమించినా ఫలితం శూన్యమంటూ మిరప రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరాకు లక్షల రూపాయలకు పైబడి పెట్టుబడి పెట్టినా ఆశించిన స్థాయిలో దిగుబ డులు రాలేదని రైతులు వాపోయారు.

2లో

## ఇది మీకు తెలుసా...?




విశాలాంధ్ర-తొట్టంబేడు :ఎన్నికల పోలింగ్‌లో ప్రతిఒక్కరి వేలికీ సిరా చుక్క పెడతారు తెలుసు కదా..! ఎన్నికల్లో ఓటరు తన ఓటుహక్కు వినియోగించుకున్నాక మళ్లీ ఓటేసి రిగ్గింగ్‌కు పాల్పడకుండా అదో ప్రత్యేక ఏర్పాటు. ఒక్కసారి సిరా గుర్తు వేలిపై పడితే... కొన్ని వారాల పాటు చెరిగిపోదు. అసలీ సిరా చుక్క వాడకం తొలిసారి ఎప్పుడు మొదలైంది? అది ఎందుకు చెరిగిపోదు? దీని ప్రత్యేకత లేంటి? తదితర వివరాలను పరిశీలిస్తే... అందుకే చెరిగిపోదు...ఈ సిరాను కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్‌కు చెందిన మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ (ఎంపీవీఎల్) అనే కంపెనీ తయారుచేస్తుంది. కేంద్ర ప్రభుత్వం 1962లో సిరా ఉత్పత్తి కోసం ఈ కంపెనీకి అనుమతిచ్చింది. నేషనల్ ఫిజికల్ లేబోరేటరీస్ ఫార్ములాతో సిరా ఉత్పత్తి బాధ్యతను ఈ కంపెనీకి అప్పగించారు. అప్పటినుంచి ఇప్పటివరకు దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా... వీరు ఈ సిరాను సరఫరా చేస్తుంటారు. ఈ సిరాలో 7.25 శాతం సిల్వర్ నైట్రేట్ ఉన్నందున వేసిన వెంటనే చెరిగిపోదు. 2006 ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఓటరు ఎడమ చేతి చూపుడు వేలు గోరు పైభాగం నుంచి కింది వరకు సిరా గుర్తు వేస్తున్నారు. అంతకు మునుపు వరకు గోరు పైభాగపు చర్మంపైనే వేసేవారు. 1950ల్లోనే పేటెంట్... అసలు ఓటర్లకు సిరా వేసే విధానం చాలాకాలం పాటు లేదు. 1950లోనే ఈ సిరా పేటెంట్‌ను భారత్‌లోని నేషనల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఆర్ డీసీ) పొందింది.

2లో

## పైసలిస్తేనే పనులు...!

### - ఆలయ ఆడిట్ విభాగంలో ఇదీ సంగతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆడిట్ విభాగంలో పైసలిస్తేనే పనులు జరుగుతున్నాయి. అక్కడ పైసలివ్వక పోతే ఏదో ఒక సాకు చూపి అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారనే ఆరోపణ బలంగా ఉంది. అయినా ఈ విబాగం వారిపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం విమర్శలకు తావిస్తోంది. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఆడిట్ విభాగం చాలా కీలక పాత్ర పోషిస్తుంది. ఏ బిల్ పాస్ చేయాలన్నా ఆడిట్ విభాగం వారు నిరభ్యంతర అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఇదే ఈ విభాగం వారి పాలిట వరంగా మారింది. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ఇటీవల కాలంలో రూ.కోట్లు విలువైన అభివృద్ధి పనులు చేస్తున్నారు.

2లో

## ఇది మీకు తెలుసా...?

**(మొదటి పేజీ తరువాయి)** ఆ తర్వాత సీఎస్ఐఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్)కి చెందిన నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ (ఎన్‌పీఎల్) ఈ సిరాను అభివృద్ధి చేసింది. అనంతరం దీన్ని మైసూర్‌లోని మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ (ఎంపీవీఎల్) అనే చిన్న కంపెనీకి ఉత్పత్తికి అనుమతించింది. ఈ కంపెనీని 1937లో మైసూర్ మహారాజు కృష్ణరాజ వడియార్-4 స్థాపించారు. ఈ కంపెనీ భారత్‌లో 1962లో జరిగిన మూడో సార్వత్రిక ఎన్నికల సమయంలో తొలిసారి ఈ సిరాను మైసూరు ప్రాంతంలోనే వాడారు. అప్పటినుంచి దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల పోలింగ్‌లో వాడుతున్నారు. 5 ఎంఎం వయల్... 300 మందికి.. ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడానికి చాలా ముందుగానే కేంద్ర ఎన్నికల సంఘం మన ఓటర్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకొని ఆర్డర్ ఇస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఈసారి దాదాపు 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోబోతున్నారు. దీంతో ఎన్నికల కోసం 30 లక్షల సిరా వయల్స్ అవసరం. దీనికోసం రూ.55 కోట్లు ఖర్చు చేస్తున్నారు. 5 మిల్లీలీటర్ల వయల్ 300 మందికి సరిపోతుందట. తయారీలో చాలా రహస్యం...! ఈ ప్రత్యేక సిరా తయారీ ఫార్ములా చాలా రహస్యంగా ఉంచుతారట. ఎంపీవీఎల్ డైరెక్టర్లకు సైతం తెలియకుండా గోప్యత పాటిస్తారు. ఆ సంస్థలో పనిచేసే ఇద్దరు కెమిస్టులకు తప్ప ఇంకెవరికీ ఈ తయారీ విధానం తెలియదట. వాళ్లు అందుబాటులో లేని అనివార్య పరిస్థితుల్లో నమ్మకస్తులైన తమ తర్వాత ఉద్యోగులకు మాత్రమే ఈ ఫార్ములాను సదరు కెమిస్ట్ బదిలీ చేస్తారని సమాచారం. ఇక్కడి సిరా 29 దేశాలకు సరఫరా...దేశీయంగా తయారవుతున్న సిరాకు అంతర్జాతీయంగా చాలా డిమాండ్ ఉంది. మన దేశంలోని అన్ని రాష్ట్రాల ఎన్నికలకు సరఫరా చేయడంతో పాటు 1976 నుంచి మొత్తంగా దాదాపు 29 దేశాలకు ఇక్కడినుంచే ఎగుమతి అవుతోంది. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్, మయన్మార్, ఇరాక్, ఇండోనేషియా, లెబనాన్, అల్జీరియా, దక్షిణాఫ్రికా, శ్రీలంక, సూడాన్, సిరియా, టర్కీ ఈజిప్టు తదితర దేశాల్లో ఎన్నికల సమయంలో ఈ సిరాను వినియోగిస్తున్నారు.

## పైసలిస్తేనే పనులు...!

**(మొదటి పేజీ తరువాయి)** ఆలయాల పునరుద్ధరణ పేరుతో ధర్మకర్తల మండలి వారు ఆలయ నిధులు నీళ్లలా ఖర్చు చేస్తున్నారు. ఆలయ ఇంజనీరింగ్ విభాగం వారు తమకు ఇష్టం వచ్చినట్లు అంచనాలు మార్చేస్తున్నారు. ఈ పనులు చేసిన తరువాత కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలంటే ఆడిట్ విభాగం వారు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఇవే కాకుండా ఆలయ పరిధిలోని అన్ని రకాల కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వాలంటే ఆడిట్ విభాగం నుంచి అనుమతి తప్పనిసరి. ఇదే అదనుగా ఆడిట్ విభాగం వారు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణ బలంగా ఉంది. ఒక కాంట్రాక్టు సంబంధించి బిల్ పాస్ చేయాలంటే సగటున రెండు శాతం కమీషను డిమాండు చేస్తున్నారని ఆరోపణ ఉంది. అలా అయితే బిల్లులు పాస్ చేస్తున్నారని చెబుతున్నారు. ఇక ఆలయంలో పని చేస్తూ పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలకు సంబంధించి బిల్లులు పాస్ చేయాలన్నా ఆడిట్ విభాగం వారు మామూళ్లు డిమాండు చేస్తున్నారనే ఆరోపణ ఉంది. అలా ఇవ్వక పోతే నెలల తరబడి వారిని కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఆలయంలో పని చేసే వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులకు వేతనాలకు సంబంధించిన బిల్లులకు సకాలంలో అనుమతి ఇవ్వకుండా వేధిస్తున్నారని ఆరోపణ ఉంది. ఈ విభాగం కారణంగా చాలా మంది ఆలయ ఉద్యోగులు సకాలంలో వేతనాలు పొందలేక పోతున్నారు. ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆడిట్ విభాగంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై దృష్టి సారించాల్సి ఉంది. అవినీతికి పాల్పడుతున్న వారిపై శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండు చేస్తున్నారు.

# టిడిపిలోకి వలసల వెల్లువ

**మిత్రబృందంతో టిడిపిలో చేరిన హొటల్ నవయుగ నారాయణ, సారధి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బొజ్జల సుధీర్ రెడ్డి**

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసలు వెల్లువలా కొనసాగుతున్నాయి. శ్రీకాళహస్తి నియోజక వర్గ టీడీపీ -జనసేన - బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ప్రముఖ హొటల్ నవయుగ నారాయణ, సారధి వారి మిత్రబృందం 50 మంది బొజ్జల సుధీర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే శ్రీకాళహస్తి పట్టణం, 30 వ వార్డు నుంచి రాజేశ్వరి, మునెమ్మ, ఆముద, యం ఆముద, జ్ఞానమ్మ, సుజాతమ్మ, సరస్వతమ్మ, సుబ్బారెడ్డి, నరసిం హులు, సాలమ్మ, కృష్ణవేనమ్మ, దేవి, పచ్చమ్మ, రాము శ్రీనివాసులు 40 మంది పార్టీ లో చేరారు. అదేవిధంగా 35 వ వార్డు ఇసుక దిబ్బ నుంచి కుట్టుముల్ల చంద్ర ఆధ్వర్యంలో బాబు, కృష్ణయ్య, రామయ్య, వెంకటసు బ్బయ్య, మణికంత, మణి, పి శేఖర్, పి మురళి, లక్ష్మయ్య,రాహుల్, మురళి, గోవిందచారి,మస్తాన్, యం బాలాజీ, యం శ్రీనివాసులు, సంతోష్ కుమార్, కుమార్,కళ్యాణ్, కే చరణ్, టి అంకయ్య, భరత్, తిలక్ కుమార్, ఉమామహేశ్వరీ, సౌందర్య, మునిరత్న, మాతమ్మ, నాగమణి, 100 మంది పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలు, ఎమ్మెల్యే చేస్తున్న దౌర్జన్యాలను భరించలేక బొజ్జల గోపాల కృష్ణారెడ్డి పాలన కోసం బొజ్జల సుధీర్ రెడ్డి కి మద్దతు తెలుపుతూ వారి గెలుపు కోసం కృషి చేయడానికి పార్టీలో చేరామని తెలిపారు. మళ్లీ బొజ్జల గోపాలన్న పాలన రావాలంటే అది బొజ్జల సుధీర్‌రెడ్డితోనే సాధ్యమని, సుధీర్‌రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.

## మిర్చి ఘాటుతో కన్నీరు

**(మొదటి పేజీ తరువాయి)** సాధారణంగా ఏప్రిల్ వరకూ తోటలలో మిరప కోతలు సాగుతుంటాయి. సాధారణంగా రైతులు ఈ ప్రాంతాలలో ఆగస్టు సెప్టెంబర్ మాసాలలో నారుమడులకు సిద్ధం చేసుకుని మిరప పంటకు అనుకూల పరిస్థితులను తెచ్చుకునే స్థితిలో వ్యవసాయం కొనసాగించారు, రైతులు వాడిన మిరప విత్తనాలు రకాలు,'చాముండి, నెంబర్ 5, బంగారం బన్ రాట్, జేకే, వజ్ర, లక్కమా, హిందూస్, రకరకాల విత్తనాల తో నారుమడులు సిద్ధం చేసుకున్నారు. తుఫాన్ కారణంగా ఆ సమయంలో పగబెట్టినట్లు కురిసిన ముసురు వానలకు చెరువులు, కాలువలు నిండక పోయినా ఆరుగాలం కష్టించి సాగు చేసిన పంటలు మిరప పంట నాటుతున్న ఆరంభంలోనే తీవ్ర వర్షాభావ పరిస్థితి ఏర్పడం వల్ల మొక్క దశలోనే పంట చితికిపోయింది. అయినా రైతు ఎక్కడ కూడా కుంగిపోకుండా వర్షాభావంతో నాశనమై దెబ్బతిన్న మొక్కలు నీటిపాలయ్యాయని రైతులు లబోదిబోమంటున్నారు. మట్టిని నమ్ముకుని చేతిలో చిల్లిగవ్వ లేకపోయినా అప్పు సప్పో చేసి సాగు చేశారు. రైతులు అప్పులతో నిండా మునిగిన బయటపడాలంటే పంట సాగు చేయాలా అన్న ధ్యేయంతో మిరప సాగు చేశారు.జిల్లా తూర్పు ప్రాంతంలో అధికంగా వాణిజ్య పంటల్లో భాగంగా వేరుశెనగ, మినుము, పెసర, తోపాటు మిరప వంట ఎర్ర బంగారు గా రైతులు మక్కువ చూపిస్తారు సాగు చేస్తారు, మండలంలో సుమారు రెండు మూడు వందల ఎకరాలలో మిరప పంట సాగు చేస్తారు ఈ మండలం తో పాటు పక్క మండలంలో ఉగ్గుమూడి, దామా నెల్లూరు, మతకాముడి, దేగవారికండ్రిగ, మంగళంపాడు గ్రామాలలో సుమారు 500 నుండి 600 ఎక రాలలో మిరప పంట సాగు చేస్తున్నారు. డిసెంబర్ జనవరి మాసాలలో చల్లని వాతావరణం తెగులుకు అనుకూలంగా మారడంతో ఎన్ని మందులు వాడినా నివారణ కాక నారాపాట్లు పడుతున్నారు, వ్యాధి వచ్చిన వ్యక్తి ఎర్రి వాడు అన్న చందాగా రైతు దుస్థితి ఎవరు ఏది చెబితే ఆ మందును ఖర్చుకు వెనకాడకుండా పిచికారి చేస్తున్నారు, పంటకు తగిలిన తెగుళ్లు'బూచు, కారు చిచ్చు, పండు ఆకు, ఎర్ర నల్లి,తెల్ల నల్లి, నల్ల తామర పురుగు, నల్లి తెగులు, నివారణ కాని తెగుళ్లు తో రైతుల సతమత మోతున్నారు మిరప రైతు బాధలు వర్ణణాతీతంగ మారింది ఒకపక్క ప్రకృతివగబట్టినట్లుగా ఎందుకూ పనికి రాని వర్షం కురిసి రైతును నిలువునా ముంచింది. దీంతో రకాల తెగుళ్లు మిరపను పట్టి పీడిస్తున్నా యి. పూతలో నల్లని, తెల్లని నల్లిపురుగులు, ఆకులన్నీ ముడుచుకుపోయి ఎర్రగా మారి చెట్టు ఎదుగుదల లేకుండా పూత, కాయ లేక నిర్జీవంగా మారింది. కుచ్చు(జెమిని) వైరస్, గోంగూర తెగులు తదితర వైరస్‌లు సోకి మిరపను నాశనం చేస్తున్నాయి. అధికారులకు కూడా ఈ వ్యాధులపై అవగాహన లేదంటే అతిశయోక్తి కాదు. రక రకాల రసాయన మందులతో పిచికారీ చేస్తూ వ్యయ ప్రయాసలకు గురవుతున్నారు.సోకిన తెగుళ్లు తో రైతులు కుదేలయ్యారు,వీటి బారి నుంచి బయటపడటం లేదని రైతులు లబోదిబో మంటున్నారు,ఈ ఏడాది విత్తనాలు ఎరువులు పురుగుల మందులన్నీ కలిపి ఏకరాకు సుమారు లక్ష ఇరవై వేల రూపాయలు పై గాని పెట్టుబడి పెట్టారు. తెగుళ్లు పెరిగి, పంటను కాపాడుకునేందుకు భారీగా రసాయనాల్ని పిచికారీ చేయాల్సి వచ్చింది. ఎకరా మిరప సాగుచేస్తే పురుగు మందులకే లక్షకు పైగా ఖర్చు పెట్టాల్సి వచ్చిందని రైతులు వాపోయారు. మండలంలోమిరప పంట పం డించిన రైతులకు మార్కెట్లో గిట్టుబాటు ధర రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనవరి, ఫిబ్రవరి మాసంలో పచ్చిమిరపకాయ సుమారు కిలో 30 రూపాయల వరకు పలకడంతో కాస్త ఊరట కలిగింది. పెరిగిన పెట్టుబడులు, తెగుళ్లదాడితో నష్టాల్లో ఉన్న తమకు. మార్కెట్ ధరలు శాపంగా మారయాంటూ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.మిర్చి రైతుకు నష్టాల ఘాటు తప్పడం లేదు. చేను మీద చూసిన పంటకు, కోసిన తరువాత పంటకు 90 శాతం తేడా ఉంటోంది. పైరు చేలో ఉన్నప్పుడు దిగుబడి బాగా ఉందని రైతులు భావిస్తు న్నారు. కోత కోసిన తరువాత కన్నీరుతోవిలపిస్తున్నారు రైతులు, దిగుబడి చూసి దిగాలు చెందే పరిస్థితి కన్పిస్తోంది. ఆరుగాలం కష్టించి కంటికి రెప్పలా కాపాడుకుంటూ పండించిన మిర్చి పంట కోతకోసి కల్లాల్లోకి తెచ్చే సరికి ఎందుకూ పనికిరాకుండా పూర్తిగా తాలు కాయలు వస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, నేటి పరిస్థితుల్లో గూడూరు మార్కెట్లో ఎండుమి రపకాయ సుమారు 100 నుంచి 130 రూపాయల వరకు ధర పలకడంతో రైతులు వేదన చెందుతున్నారు, మార్కెట్లో నెంబర్ 5 మిరపకాయ రకం మాత్రం సుమారు 150 రూపాయలు మొదట రకం కింద కొనుగోలు చేస్తున్నారు, ధరలు బాగా ఉండి పంటల్లో దిగుబడులు అధికంగా వచ్చి తమ కష్టాలు తొలగి అప్పుల బాధ నుంచి బయట పడతామని భావించారు. పిల్లల చదువులు, పెళ్లిళ్లు చేయొచ్చని ఆశల సేద్యం సాగించారు. సాగు చేసిన తొలి నాళ్లలో తుఫాన్ రూపంలో వర్షాలు కుండపోతగా కురవడం వలన మిరప మొక్కలను బతికించుకునేందుకు నానా పాట్లు పడ్డారు. ఒకటికి రెండు, మూడు సార్లు మొక్కలు చనిపోవడం, తిరిగి నాటడం అలుపెరుగని సేద్యం చేసి మిరప పైరును పంట సాగు చేస్తున్నారు. రైతులు వెత్తున దశ నుంచి కోత దశ వరకు సుమారు ఒక ఎకరంకు లక్ష 30 వేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టి సాగు చేశారు, రకరకాల తెగుళ్ళతో పంట నాశనం అయిపోవడం వలన చేసిన అప్పులు తీరకపోగా, కొదవ వ్యాపారస్తుల వద్ద అప్పు తెచ్చిన రైతులకు వడ్డీలు కట్టాలంటూ 'గోరుచుట్టుపై రోకటి పోటు' అన్న చందాగా రైతులు దుస్థితి అయోమయంగా మారింది. ఆరు నెలలుగా మిరప వ్యవసాయంలో శ్రమించిన ఫలితానికి తెగుళ్లు రూపంలో వినాశనం ఎదురైందని రైతులు వాపోతున్నారు, ఆశల సేద్యం చేసి అప్పులు ఊబీ లోకి రైతులు కూరుకు పోయారు, పట్టించు కోవాల్సిన ప్రభుత్వాలు రైతు కష్టాలపై దృష్టి పెట్టకపోవడంతో, రైతులు గిట్టు బాటు ధరలు లేక దిగులు పడుతున్నారు. ఆశ చనికంగా లేని మిరప దారులు ఆయుర్వేదంలో అన్నదాతలు ఉన్నారు, రైతన్నను ఎవర్ని కదిలించిన లక్షల్లో నష్టపోయాం అంటున్నారు తప్ప లాభాలు చూడలేదు అని వారు కన్నీరు మున్నీర వుతున్నారు,దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## విశ్వం కళాశాలలో మెగా జాబ్ ఫెయిర్ -2024

విశాలాంధ్ర -నాయుడు పేట: నాయడుపేట నగరంలోని విశ్వం డిగ్రీ కళాశాల నందు శనివారం మెగా జాబ్ ఫెయిర్ ని నిర్వహించారు , ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ శాంతలక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ ఈ ప్రాంగణ ఎంపికళ్ళలో సుమారు 10 కంపెనీస్ జాబ్ ఫెయిర్ ని నిర్వహించగా 300 మంది విద్యార్థులు పాల్గొనగా 155మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు . కొన్ని ఐటి రిలేటెడ్ కంపనియేలు మొదటి రెండు రౌండ్స్ పూర్తి చేసి మిగిలిన చివరి రౌండ్ రెండు రోజులలో విడుదల చేస్తాము అని చెప్పారు . ఎంపికిన ప్రతి విద్యార్థి వారికీ కేటాయించిన కంపెనీస్ లో త్వరగా వెళ్లి జాయిన్ కావాలి అని కోరారు ఈ ప్రాంగణ ఎంపీకలో ఇంతమంది ఉద్యోగాలు పొందడం చాల సంతోష ంగా ఉంది అని తెలిపారు .అలాగే మారుమూల గ్రామాల నుంచి కూడా ఎంతో మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యాగాలు పొందడం చాల సంతోషకరం అని తెలిపారు . రాబోవు రోజులలో కూడా ఇలాంటి ప్రాంగణ ఎంపికలు ద్వారా ఉద్యగం పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కళాశాల ప్రిన్సిపాల్ లిసంపత్ కుమార్లిగారు లిధనుంజయలిగారు మరియు కళాశాల సిబ్బంది , వెంకటకృష్ణయ్య రమేష్ వెంకటేష్ పాల్గొన్నారు

## అభివృద్ధి కోసం టీడీపీని గెలిపించండి

**-బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి**

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అభివృద్ధి కోసం వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 29, 30వ వార్డుల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సమస్యలు పోవాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపించాలని కోరారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓటు ద్వారా ఇంటికి పంపాలన్నారు. ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉందన్నారు. వైసీపీ నేతల బెదిరింపులకు వాలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దన్నారు. ప్రజలకు సేవచేసే వాలంటీర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించమన్నారు. వాలంటీర్లు యధావిధిగా చంద్రబాబు కొనసాగిస్తారన్నారు. వారికి రెట్టింపు జీతాలు ఇస్తామన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంఛార్జి కంఠా రమేష్, కాసరం రమేష్, గోపి, మణికంఠ, జయకృష్ణ యాదవ్, రవి, దేవిమోహన్, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతరలు,ఊరేగింపులకు అనుమతి తప్పనిసరి

**- రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మనోజ్ రెడ్డి వెల్లడి**

**విశాలాంధ్ర - పలమనేరు :** పలమనేరు సబ్ డివిజన్ పరిధిలోని రానున్న ఎన్నికల దృష్ట్యా , జరగబోవు అన్నిరకముల ఊరేగింపులు, జాతర వేడుకలు మరియు వివిధ గ్రామాదులందు జరుగ బోవు మహాభారత ఉత్సవములు మొదలగు సామూహిక సమావేశములు కు ఎన్నికల ప్రక్రియ పూర్తి అగునంత వరకు తప్పని సరిగా రిటర్నింగ్ అధికారి వారి ముందస్తు అనుమతి తీసుకో వలెనని అందరు రాజకీయ పార్టీ ల ప్రతినిధులకు మరియు ప్రజలకు పలమనేరు సబ్ డివిజన్ రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మనోజ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

# దద్దరిల్లిన జైహో బీసీ కార్యక్రమం

**విశాలాంధ్ర - గుడిపాల :** గుడిపాల మండలంలోని చుక్కావారిపల్లి గ్రామంలో ఈరోజు జయహెూ బీసీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఇందులో పాల్గొన్న ముఖ్య అతిధులు సిఆర్ రాజన్, తెదేపా మండలం అధ్యక్షుడు చలిచీమల సుబ్రహ్మణ్య నాయుడు, మాజీ ఎమ్మెల్యే గాంధీ, చెన్న కేశవులు నాయుడు,బాలాజీ నాయుడు,వెంకేష్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ సుమతి మండల బీసీ అధ్యక్షుడు మోహన్, న్యాయవాది త్రిమూర్తి, విజయ్ కుమార్, జి హేమాద్రి నాయుడు, మాజీ సర్పంచ్ పయని. మరియు కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేశారు. బీసీలు అంటే నే తెలుగుదేశం, తెలుగు దేశమంటే బీసీలు అని, బీసీలు అభివృద్ధి తెలుగుదేశం తోనే సాధ్యమని, బీసీ కార్పొరేషన్ స్వాహా చేసిన ఘనత వైసిపి దే అని ఇక వైసిపినీ సాగనపవలిసిన టైం వచిదని అందరూ కలసికట్టుగా కృషి చేసి ఉమ్మడి తె7దేపా అభ్యర్థి గురజాల జగన్మోహన్ నాయడిని అఖండ విజయం తో గెలిపించ వలసిందిగా సి ఆర్ రాజన్ అన్నారు.

## పవన్‌కళ్యాణ్‌ని కలిసిన రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో జరుగుతున్న 2024 ఎన్నికల్లో కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా వారిని సమాయత్తం చేయడానికి తిరుపతి విచ్చేసిన జనసేన పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ను శనివారం రోజున తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి సోమల సురేష్ కలిసి పవన్ కళ్యాణ్ సన్మానించుకోవడం జరిగింది కూటమి గెలుపు కోసం శక్తికి మించి ప్రతి నాయకులు కార్యకర్తలు పని చేయాలని పవన్ కళ్యాణ్ సూచించినట్లు సోమల సురేష్ పేర్కొన్నారు. మేము కూడా పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పవన్ కళ్యాణ్ కి సూచించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## కబ్జాదారులను అడ్డుకున్న గ్రామస్తులు

- అక్రమ కట్టడాలను కూల్చివేత

విశాలాంధ్ర - రేణిగుంట : ప్రభుత్వ స్థలాన్ని భూకబ్జాదారులు కబ్జాచేసి అక్రమ కట్టడాలను నిర్మించిన వారిని అడ్డుకొని అక్రమ కట్టడాలను కూల్చివేసిన సంఘటన తూకివాకంలో చోటుచేసుకుంది. రేణిగుంట మండలం తూర్పు ఒక పంచాయతీ లో గత కొద్దిరోజులుగా జరుగుతున్న భూ కబ్జాలను గ్రామస్తులు శనివారం అడ్డుకొని అక్రమ అక్రమ కట్టడాలను కూల్చివేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ భూకబ్జాలపై గతంలో స్పందనలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గత మూడు నెలలుగా రెవెన్యూ అధికారులు స్పందించలేదని వాపోయారు. ఈ అక్రమ కట్టడాలను మొదటి నుంచి అడ్డుకుంటున్న ఆపడం లేదని గ్రామస్తులు ఆవేదన వెలిబుచ్చారు. మా భూములను మేమే కాపాడుకుంటామంటు భూ ఆక్రమదారులపై తిరగడ్డారు. ఈ ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను అదుపు చేశారు. తూకివాకం సర్పంచ్ మునిశేఖర్ రెడ్డికి సమాచారం అందడంతో హుటాహుటినా సంఘటన స్థలానికి చేరుకుని తుకివాకం గ్రామస్తులను శాంతింపజేసే చట్టపరంగా సమస్యను పరిష్కరించుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు వేణుతిరిగారు. రెవెన్యూ అధికారులు స్పందించి భూకబ్జాదారుల బారిన నుండి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.

## మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ ఇంటింట ప్రచారం

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలోని 9వ వార్డ్, ఏకలవ్య నగర్, టీచర్స్ కాలనీల నందు ఇంటింటి ఎన్నికల ప్రచారం కొనసాగించి, నియోజకవర్గ ఉమ్మడి టీడీపీ అభ్యర్థి గా నియమించిన తన కుమార్తె లక్ష్మీ సాయి ప్రియకు సైకిల్ గుర్తుపై, అదే విధముగా తిరుపతి పార్లమెంట్ ఉమ్మడి బీజేపీ అభ్యర్థి గా నియమించిన వెలగపూడి వరప్రసాద్ కమలం గుర్తులపై మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతూ విస్తృత ప్రచారంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు పట్టణ తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల శ్రేణులు.

## మస్తాన్ యాదవ్‌కి ఘన స్వాగతం పలికిన నాగువోలు పంచాయతీ ప్రజలు

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి నియోజకవర్గంలోని డక్కిలి మండలం నాగువోలు పంచాయతీ సముద్రం, వడ్డిపల్లి, నాగువోలు గ్రామంలో తీవ్ర ఎండనుసైతం లెక్కచేయకుండా గడప గడపకు ప్రచారా కార్యక్రమము చేపట్టిన డాక్టర్ మస్తాన్ యాదవ్ బొల్లంపల్లి కృష్ణ , సర్పంచ్ కేశాని ప్రభాకర్ బాబు నాయుడు ఆధ్వర్యంలో మరియు గ్రామస్తులు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మస్తాన్ యాదవ్ మాట్లాడుతూ మీరు చూపిస్తున్న ఈ అభిమానం చూస్తుంటే వెంకటగిరి నియోజకవర్గంలో మన రామన్న భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తుంది అని , వెంకటగిరి నియోజకవర్గం అభివృద్ధి వైస్సార్సీపీ ప్రభుత్వంతోనే సాధ్యం అని, మీ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అన్నదమ్ము డిలా అందుబాటులో ఉంటూను అని తెలియజేశారు. కావున ఈ గ్రామంలోని ప్రతి ఒక్క కుంటుంబం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కలసికట్టుగా పనిచేసి జగన్ అన్న ను ముఖ్యమంత్రిని, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అయినా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారిని ఎమ్మెల్యే గా మరియు డాక్టర్ గురుమూర్తి యం.పి గా చేసుకొందాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు మరియు డక్కిలి మండల కన్వీనర్ చింతల శ్రీనివాసుల రెడ్డి, ఎంపీపీ గోను రాజశేఖర్, ఆదిరెడ్డి మల్లికార్జున రెడ్డి, గోళ్ళ శివయ్య యాదవ్, ఖాదర్ బాషా, వేముల వెంకటాద్రి, కేసాని పాపయ్య, కో ఆప్షన్ మెంబర్ మహ్మద్, రహ్మతుల్లా సాహెబ్, పాదిలేటి దసరథ రామిరెడ్డి మరియు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,మస్తాన్ యాదవ్ అభిమానులు పాల్గొన్నారు.

# మైనారిటీల మనోభావాలకు నష్టం కలిగితే ఉపేక్షించేది లేదు

### ముస్లింల మనోభావాలను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం దురదృష్టకరం

### మీ మనోభావాలకు ఇబ్బంది కలిగితే మొదట రోడ్డుపై నిలబడే వ్యక్తిని నేనే : మైనారిటీలనుద్దేశించి మాజీ మంత్రి అమర్ స్పష్టత

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేర్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని 26వ వార్డుకు చెందిన పలువురు వైకాపా ముస్లిం మైనారిటీ నాయకులు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో శనివారం చేరారు. ఈ సందర్భంగా మాజీమంత్రి మాట్లాడుతూ..... 26వ వార్డు మైనారిటీ సోదరులు టిడిపిలోకి రావడం శుభ పరిణామం అన్నారు. ఈ నాలుగున్నర ఏళ్ళలో వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో ముస్లింలకు చేసిన కార్యక్రమాలు ఏమీలేవన్నారు. దానికి తోడు గత ప్రభుత్వంలో చేసిన కార్యక్రమాలన్నీ రద్దు చేశారని రంజాన్ తోఫా, దుల్హన్, మైనారిటీ కార్పొరేషన్, విదేశీ విద్య, హజ్ భవన్, దుకాణ్ మకాన్, ఈద్గా,దర్గా, మజీద్ ,కబరస్తాన్లకు చేసే అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలు అన్నిటినీ రద్దు చేశారన్నారు. మరోవైపు గత ప్రభుత్వంలో మంజూరు చేసిన షాదీ మహాళ్ళ పనులను మధ్యలోనే ఆపేసి వాటిని కూడా కూలగొట్టే ఆలోచనతో ఆ నాయకులు ఉన్నారంటే అటువంటి వైఎస్సార్సీపీ పార్టీని వదిలిపెట్టి ముస్లింలు బయటకు రావడం అనేది మంచిదని ఈ విషయాన్ని మిగిలిన వారు ఆలోచించాలని కోరారు. పలమనేరు,పుంగనూరు ప్రాంతంలోని ముస్లిం సోదరులతో మమేకమై పెరిగామని మునుపు మేము అధికారంలో ఉన్నపుడు వారికి ఏం చేయాలో చేస్తూ వచ్చామన్నారు .చదువు, ఉపాధి ఎలా చేయాలనే ఆలోచనతో చాలా కార్యక్రమాలు చేశామని పేర్కొన్నారు. అయితే నేడు కొంతమంది రాజకీయం కోసం, అధికారం కోసం ముస్లింల మనోభావాలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయడం చాలా దురదృష్టకరమన్నారు. ఎన్డీఏ పొత్తుతో ముస్లింలకు అన్యాయం జరుగుతుందని మాట్లాడే పెద్దలు ఇంతకు ముందు ఎన్డీఏతో పొత్తు లేనప్పుడు ఎన్.ఆర్.సి. కు గాని, సి.ఎ.ఎ. కు గాని పార్లమెంటులో ఓటేసి చీకటి రాజకీయాలు నడిపింది ఎవరో జగమెరిగిన సత్యం అన్నారు. ఇక స్థానికంగా ముస్లింలకు ఎప్పుడైనా ఏదైనా జరిగితే ప్రజా ప్రతినిధులు కనీసం రోడ్డుపైకి వచ్చి నిలబడ్డారా అని ఆలోచించాలన్నారు. ముస్లింల కోసం అవసరమైతే నేను, నా కుటుంబం రోడ్డుపై నిలబడుతుందని.... ఇలాంటి వాటిని రాజకీయం చేస్తున్న వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. నేను ముస్లింల మనోభావాలను గౌరవించే వ్యక్తిని ఈ ప్రాంతంలో హిందూ ముస్లింలు సోదర భావంతో కలిసి మెలిసి అన్నదమ్ముళ్ల బతకాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇటువంటి ప్రాంతంలో ఎప్పుడైనా,ఎవరైనా ముస్లింల మనోభావాలకు నష్టం కలిగినట్లు చేసినా నేను ఉపేక్షించనని స్పష్టం చేశారు. మీ అభివృద్ధి కోసం చేసే కార్యక్రమాలను బాధ్యతగా తీసుకొని చేస్తానని ముస్లింల మనోభావాలకు ఇబ్బంది కలిగితే కచ్చితంగా వారికోసం మొట్టమొ దటిగా రోడ్డుపై నిలబడే వ్యక్తిని తానేనని పునరుద్ఘాటించారు. కాబట్టి ముస్లిం సోదరులు ఎవరి మాటలు వినద్దని ఓటు వారి వారి వ్యక్తిగతం కాబట్టి ఎవరైతే మీ ఇంట్లో వ్యక్తిగా ఉంటారో వారికి మద్దతు తెలపాలని ఆయన కోరారు. వైకాపా నుంచి టీడీపీలో చేరిక26వ వార్డు వైయస్సార్సీపీ ఇన్చార్జ్ జావిద్ మరియు బూత్ మెంబర్ షంషీర్ తో పాటు రిజ్వాన్, నాగరాజు, అమీర్ జాన్, ఎం.కిరణ్, కిరణ్ మరియు వారి కుటుంబీకులు మాజీ మంత్రి సమక్షంలో పార్టీ చేరిన వారిలో ఉన్నారు. వైకాపాకు కష్టపడ్డాం... అక్కడ గౌరవం దక్కలేదులి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కష్టపడ్డాం కానీ అక్కడ మాకు సరైన గౌరవం దక్కలేదని 26వ వార్డు ఇన్చార్జ్ జావిద్ పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పిన మేనిఫెస్టో పాటు పలమనేరుకు అమర్నాథరెడ్డి చేసిన అభివృద్ధి , ముఖ్యంగా మైనారిటీలకు అమర్నాథ్ రెడ్డి చేసిన సేవ గుర్తించి టిడిపిలో చేరడం జరిగిందన్నారు. పలమనేరులో పార్టీలకతీతంగా అమర్నాథ్ రెడ్డి ని గెలిపించుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మైనార్టీ లకు ఏదైనా ఇబ్బంది జరిగితే నన్ను దాటే వెళ్లాలని మీ అందరికీ అండగా ఉంటానని ఆయన కల్పించిన భరోసా వైయస్సార్సీపిలో ఎవరు ఇవ్వలేదన్నారు. భవిష్యతులోనూ ఈ ప్రాంత మైనారిటీల అభివృద్ధి సంక్షేమం అమర్నాథ్ రెడ్డితోనే సాధ్యమని ప్రతి ఒక్కరిలో విశ్వాసం ఉందని అందరూ అదే ధోరణితో ఉన్నారని ఈ దఫా ఎన్నికలలో కచ్చితంగా 50 వేల పైచిలుకు మెజారిటీ కోసం తామంతా కృషి చేస్తామని జావీద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ వి బాలాజీ, ఖాజా పీర్, ఆర్ బి సి కుట్టీ, గిరిబాబు,సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, క్రిష్ణ మూర్తి గౌడ్, బి ఆర్ సి కుమార్, మదన్,మురళి, విజయ్, వాసు, భాస్కర్ యాదవ్, నందకుమార్, తదితరులున్నారు.

## వెంకటగిరి అభివృద్ధి పరుగులు పెట్టిస్తా

- రామ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటగిరి రూరల్ మండలంలో చిన్నన్నపేట, నీలకంతాపురం, చిన్నపరెడ్డిపల్లి, కలవలపూడి పల్లి, కుమ్మరి పేట, ఉప్పరపల్లి గ్రామ పంచాయతీకి విచ్చేసిన విచ్చేసిన సందర్భంగా గ్రామ ప్రజలు, ఘనంగా స్వాగతించినారు, అనంతరం రోడ్ షోలో పాల్గొని ప్రజలు ఉద్దేశిస్తూ మాట్లాడుతూ..సందర్భంగా నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనఅని అంది స్తున్నారన్నారు. 14 ఏళ్ల రాజకీయ అను భవం ఉందని చెప్పుకునే చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పిన మేనిఫెస్టోలో ఒక ఆమె కూడా నెరవేర్చిన దాఖలాలు లేవని విమర్శిం చారు. ఈ మేరకు ప్రజలు దృష్టిలో ఉంచుకొని 2019లో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికార పట్టం కట్టారని తెలిపారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయడమే కాకుండా సచివాల వ్యవస్థ ద్వారా మండల పరిపాలనను గ్రామ స్థాయికి తీసుకొచ్చారన్నారు. ప్రతి పేదవానికి సంక్షేమ అందాలని నవరత్న పథకాలు అందించి సుస్త్రసాను సంపాదించుకున్నారని తెలిపారు. గత 45 సంవత్సరాల క్రితం తమ తల్లిదండ్రులు నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి , రాజ్యలక్ష్మమ్మ లను వెంకటగిరి ప్రజానీకం ఆశీర్వదించారని. ప్రస్తుతం ఏ గ్రామానికి వెళ్లిన గతంలో వారు చేసిన అభివృద్ధి తప్ప మరి ఏ అభివృద్ధి కనిపి ంచడం లేద న్నారు. పదేళ్లు ప్రతిపక్షంలో ఉండి అభివృద్ధికి నోచు కోకపోగా కేవలం మం త్రి పదవి ఇవ్వలేదు అక్కుశతో వెంకటగిరి నియోజ కవర్గ ని అభివృద్ధిలో ఆనం రామ నారాయణ రెడ్డి గాలికి వదిలేసారు అన్నారు.

## గజరాజుల దాటికి రైతన్న గుబేలు

విశాలాంధ్ర- గుడిపాల : గుడిపాల మండలంలోని చిత్తపార, పానాటూరు అటవీ సమీపలో గత 2 రోజులుగా మూడు ఏనుగులు సంచరిస్తుండంతో, ఈ రోజు గుడిపాల రెవిన్యూ గ్రామ పరిధిలోని ముత్తువాలూరు, బట్టువాలూరు, గ్రామ పరిసరాలలో మూడు ఏనుగులు దారితప్పి పంట పొలాల వైపు వచ్చి విధ్వంసం సృష్టించాయి, అందులో రైతు టీ. యోగానంద నాయుడు సంబంధించిన పొలంలో డ్రిప్ ఇరిగేషన్ పైపులు మొత్తం ధ్వంసం చేశాయి, సదర రైతు స్ట్రాటరు మరియు, 25 కొబ్బరి చెట్లను పూర్తిగా ధ్వంసం చేశాయి, రైతు యం. పార్థసారథి నాయుడు, భూపతి నాయుడు, పంట పొలంలో డ్రిప్ పైపులు మరియు మామిడి తోటలోని మామిడి మొక్కలను 5 కొబ్బరి చెట్లను ధ్వంసం చేయడంతో రైతులు దిగ్భ్రాంతికి గురయ్యారు. సంగతి తెలుసుకున్న ఎఫ్.ఎస్.ఓ హరికుమార్, రేంజ్ ఆఫీసర్ కుసుమ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి రైతులను పరామర్శించి ఉన్నతాధికారులతో సంప్రదించి రైతులకు కాంపాజిషన్ ఇప్పిస్తామని ధైర్యం చెప్పి వెళ్లారు.

## వినియోగదారుల హక్కులు బాధ్యతలు పోటీల్లో విశ్వం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి జీవకోనలోని విశ్వం హై స్కూల్ నందు జిల్లా వినియోగ దారుల సమాచార కేంద్రం మరియు విశ్వం స్కూల్ వినియోగదారుల క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో "వినియోగదారుల హక్కులు బాధ్యతలు" అని అంశంపై వ్యాస రచన మరియు వకృత్వ పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. అని విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు పి.రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాసులు,దేవేంద్ర తదితరులు పాల్గొని మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై అవగాహనతో బాధ్యతగా, నాణ్యతా ప్రమాణాలు ,సేవా లోపాలకు ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోవాలని ,ప్రతి విద్యార్థి చైతన్య వంతులై సమాజాన్ని చైత న్యం చేయడానికి కృషి చేయాలని కోరారు, ఈ హక్కుల పరిరక్షణ చట్టం ద్వారా వినియో గదారులు నష్టపోయినప్పుడు ఎలాంటి ఫీజు లేకుండా నష్ట పరిహారం పొందే అవకాశం గల వినియోగదారుల కమిషన్ సేవలని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి విద్యార్థి విజ్ఞాన వంతులైన వినియోగదారుడుగా రూపొందాలని "కన్స్యూమర్ క్లబ్" ఉద్దేశాన్ని గుర్తు చేసుకోవాలని కోరారు.

## దారిదోపిడీ,చోరీ కేసులో ముగ్గురు నిందితులు అరెస్టు

### ఒకలక్ష 25 వేల రూపాయలు విలువ చేసే దొంగసొత్తు స్వాధీనం

విశాలాంధ్ర- సత్యవేదు:సత్యవేదు మండలం రంగనాథపురం తెలుగు గంగ బ్రిడ్జి వద్ద జరిగిన దారిదోపిడీ,మల్లవారి పాలెం టౌన్షిప్ కాలనీలో చోటుచేసుకున్న చోరీ కేసులో నిందితులు కుప్పని వంశీ(21), ఇరుగుళం గ్రామానికి చెందిన నందకుమార్ కుమారుడు సంజయ్(20), విజయపురం మండలం ఆలపాకము గ్రామానికి చెందిన దేవి ప్రియ(19)లను స్థానిక పోలీస్ అధికారులు అరెస్ట్ చేశారు.నిందితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలు,మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.శనివారం సత్యవేదు సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ దివాకర్ రెడ్డి అధ్యక్షతన సత్యవేదు ఎస్సై వీరాంజనేయులు,వరదయ్యపాలెం ఎస్సై ప్రతాప్ ఆధ్వర్యంలో నిందితులను,స్వాధీనం చేసుకున్న దొంగ సొత్తును మీడియా ముందు ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా సిఐ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ నాగలాపురం మండలం రాజుల కండ్రిగ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ ఫిబ్రవరి 23వ తేదీన రాత్రి 10 గంట సమయంలో ఇంటి నుంచి శ్రీసిటీకి ద్విచక్ర వాహనంపై బయలుదేరారన్నారు.అదే సమయంలో మార్గ మధ్యలో రంగనాథపురం గ్రామానికి సమీపంలో గంగ బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఇద్దరు వాహనాన్ని అడ్డగించి కత్తితో దాడి చేసి గాయపరిచారన్నారు.ఈ నేపథ్యంలో చంద్రశేఖర్ స్పృహ కోల్పోయి కిందపడడంతో 1500 రూపాయలు నగదు,మొబైల్ ఫోను లాక్కొని పరారం య్యారు.దీనిపై బాధితుడు చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే రోజు కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.దీనిపై దర్యాప్తు జరిపేందుకు ఎస్ఐలు ఆధ్వర్యంలో పోలీసులు కుప్పారావు,నరేష్,సాయి,మహేష్ తదితరులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు.ఈ క్రమంలో శనివారం సత్యవేదు పట్టణం ఉలవచేనుకు సమీపంలో నిందితులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామన్నారు.అదే సమయంలో 2024 ఏప్రిల్ 10వ తేదీన మలవారి పాలెం టౌన్ షిప్ కాలనీలో జరిగిన దొంగతనం సంబంధించి శ్రీసిటీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందన్నారు.ఈ క్రమంలో నిందితులను విచారించగా రంగనాథపురం సమీపంలో జరిగిన దారిదోపిడి, మల వారి పాలెం టౌన్షిప్లో జరిగిన చోరీకి సంబంధించి నిందితుల పాత్ర ఉన్నట్టు విచారణలో తేలింది అన్నారు.ఈ నేపథ్యంలో 1,25,000 విలువ చేసే రెండు ద్విచక్ర వాహనాలు, మూడు మొబైల్ ఫోన్స్,దారిదోప్పటికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నామన్నారు.కాగా తాగుడుకు,గంజాయికి బానిసలై నిందితుడు గత కొంతకాలంగా దారిదోపిడి,దొంగతనాలకు పాల్పడుతున్నట్టు ఈ సందర్భంగా సిఐ దివాకర్ రెడ్డి వివరించారు. అరెస్టు చేసిన నిందితులను కోర్టులో హాజరపరిచి రిమాండ్కు పంపుతున్నామన్నారు.ఈ కేసును చేదించిన పలువురు పోలీసులకు సీఐ దివాకర్ రెడ్డి నగదు ప్రోత్సాహక బహుమతులను ప్రధానం చేశారు.

## పాకాలలో వైసిపి కండువాలు కప్పుకున్న 10 కుటుంబాలు

### స్వాగతించిన తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం.. ఇరంగారిపల్లి గ్రామ పంచాయతీ ముద్దల పల్లి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు శనివారం వైసిపి కండువాలు కప్పుకున్నారు. ముద్దలపల్లికి చెందిన ప్రకాష్ ,మురుగేష్, గణేష్ , చిన్న ,పవన్, ధనుష్ , కార్తీక్ , పూర్ణ ప్రసాద్, జగదీష్ ,విగ్నేష్ తదితరులకు మోహిత్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. . ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇచ్చిన హామీ మేరకు వైసీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం నెరవేర్చిందని, వైసీపీ ప్రభుత్వం, పార్టీ సిద్ధాంతాలు నమ్మి చేరే వారిని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తామన్నారు. తమ కుటుంబాన్ని నమ్మి పార్టీలో చేరిన వారికి తప్పక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్ చేసిన సంక్షేమాభివృద్ధిని, పథకాలను, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవా గుణాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మునీర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ శివకుమార్, డివిజన్ అధ్యక్షుడు సురేష్, స్థానిక సర్పంచ్ వసంత, , నాయకులు నంద, అశోక్, జెసిబిబాబు,ఖాదరవల్లి,రాజు,వార్డుమెంబర్లుతేజ, రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యాసంస్థలలో ప్రవేశాల ఇష్టారాజ్యం

విశాలాంధ్ర - తిరుపతి: ప్రస్తుత విద్యా సంవత్సరం ముగియక ముం దే వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్లు ప్రారం భించేశారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల వారు. విద్యను వ్యాపారంగా చేసి ఆఫర్ల పేరుతో ఇప్పుడే అడ్మిషన్ తీసుకుంటే 30 నుండి 50% రాయితీ ఉం టది, భవిష్యత్లో ఎలాంటి అదనపు ఫీజు ఛార్జీలు ఉండవ ంటూ విద్యార్థినీ విద్యార్థులను, వారి తల్లిదం డ్రులను ప్రలోభాలకు గురిచే స్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి మూడు నెలల ముందే కార్పొరేట్ పాఠశాలలు, ఇంటర్ కళాశాలల వారు ముందస్తు ప్రవేశా లకు తెరలేపాయి. ప్రస్తుతం పదో తరగతి వార్షిక పరీక్షలు రాసిన విద్యార్థుల తల్లి దండ్రులకు మాయమాటలు చెబుతూ విద్యా ర్థులకు సీటు రిజర్వ్ చేస్తున్నాయి. నిబందనలకు విరుద్ధంగా అడ్మిషన్లు తీసు కుంటున్నా,అడ్మిషన్లు ప్రారంభం అని ప్రచారాలు చేస్తున్న అధికార యంత్రాంగం చూసీ చూడనట్లు వ్యవహరిస్తోంది. కార్పొరేట్ కళాశా లలు,పాఠశాలలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో, ప్రధాన పట్టణాలతో పాటు పలు ప్రాంతాల్లో పీఆర్ ఓలను నియమిం చుకున్నాయి.వీరు పదో తరగతి విద్యార్థులు తల్లిదండ్రులను మచ్చిక చేసుకొని ఇంటర్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు. ముందస్తు ప్రవేశాలకు మాత్రమే ఫీజులో రాయితీ ఉంటుందని నమ్మబలుకుతూ కనీసం 60 శాతం ఫీజును ముందే తీసేసుకుంటున్నారు. ఆ మాత్రమైనా చెల్లించకపోతే ఐడీ నెంబర్ రాదని భయపెడుతు న్నారు. ఇప్పటికే కొన్ని విద్యాసంస్థలు అడ్మిషన్లు అయి పోయాయి అని బోర్డు కూడా పెట్టాయి. భారీగా ఫీజు వసూళు ..నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశా లల, జూనియర్ కళాశాలల యాజమా న్యాలు అక్షరాలతో లక్షల రూపాయల వ్యాపారం " చేస్తున్నాయి. పాఠశాల ల్లో ఎల్కేజీకే లక్ష రూపాయల పైన ఫీజు, అడ్మిషన్ ఫీజు 20 వేలు వసూలు చేస్తున్నారు. అంతే కాకుండా పాఠశాల ఆవరణలోనే పుస్తకాలు యూనిఫామ్, ఇతర స్టేషనరీ వస్తువుల పేరుతో లక్ష వరకు దండుకుంటున్నారు. ఎంపీసీ, బైపీసీ (ఐఐటీ, నీట్) పేరుతో ఏడాదికి డే స్కాలర్ విద్యార్థికే రూ.90 వేల నుంచి రూ. లక్షన్నర వరకు ఫీజులు నిర్ణయించారు. ఇదే గ్రూప్ విద్యార్థులు ప్రత్యేక క్యాంపస్ హాస్టల్ అని చదువుకో క దలిస్తే ఒక్క సంవత్సరానికే రూ.2. 50,000 లక్షల 5 వరకు ఖర్చవుతుంది.తిరుపతి నగరంలో కొన్ని కళాశాలల్లో రెండు సంవత్స రాల ప్యాకేజీ పేరుతో 6 లక్షల రూపాయలు డ్రా వసూలు చేస్తున్న వైనం, సీఈసీ, ఎంఈసీ, హెచ్ఎసీ గ్రూప్ సివిల్స్ ఫౌండేషన్ పేరుతో కొత్త కోర్సును పరిచ యం చేస్తూ సుమారు రూ.1.65 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. సీఈసీ. ఎంఈసీ గ్రూప్స్ సీఏ, ఇతర పేర్లు జోడించి రూ.2 లక్షలకు పైనే డిమాండ్ చేస్తున్నారు.ఉక్కుపాదం మోపాలి అడ్మిషన్ల కోసం విద్యా సంవత్సరం ప్రారంభ మయ్యాక పాఠశాలల్లో, ఇంటర్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేశాక ప్రవేశాలు తీసుకోవాలి. అంతవరకు ఎలాంటి ప్రచారాలు చేయకూడదు. అడ్మిషన్లు తీసు కోవద్దు పీఆర్వోల ద్వారా అడ్మిషన్లు చేసుకోకూడదు. కానీ పాఠశాలల వారు, ఇంటర్ కళాశాలల వారు నిబంధనలను తుంగలో తొక్కి కార్పొరేట్ సంస్థలు అడ్డగోలు ప్రచారానికి తెరలేపుతున్నారు. తోక పేర్లతో, అడ్మిషన్లు ప్రారంభమంటూ, అనుమతి లేని ప్రాంతాలల్లో విద్యాసంస్థల నిర్వహణ పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్న అధికారులు వాటి వైపు కన్నెత్తి చూడరు. వాటిపై చర్యలు తీసుకోలేని స్థితిలో ఉన్నారు.కార్పొరేట్ పాఠశాలల, కళాశాలల యాజమా న్యాలు చేస్తున్న విద్యా దోపిడిని అరికట్టాలి. విద్యాశాఖ, ఇంటర్ బోర్డు అధికా రులు పాఠశాల లను, కళాశాల లను తనిఖీ చేసి వారి సౌకర్యాలు, వసూలు చేస్తున్న ఫీజుల వివరాలు తెలుసుకొని నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న పాఠశాల లను, కళాశాల లను సీజ్ చేయాలి. నిత్యం ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై అధికారుల పర్యవేక్షణ ఉంటే వారు నిబంధనలు పాటిస్తారు కానీ అధికా రులు చూసి చూడ నట్లు వత్తాసుగా వ్యవహరించడం వల్లే ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల వారు ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారం, అడ్మిషన్లు నిర్వహిస్తు, లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై ఉక్కుపాదం మోపాలి.

## 150 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరిలోని నేదురుమల్లి నివాస ంలో వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని అలిమిలి ఎంపీటీసీ మాధవి, మహేంద్ర లు మర్యా దపూ ర్వకంగా కలిశారు. అనంతరం బాలాయపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి, పిగి లాం సర్ప ంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు, వెంగమాంబ పురం సర్పంచ్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో పిగిలం, వెంగ మాంబ పురం పంచాయతీల నుండి సుమారు 150 కుటుంబాలు పైచిలుకు టిడిపిని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటానని నేదురుమల రామ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## రామ మందిరం కు ఉత్సవ విగ్రహాల శోభ

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట పట్టణం నడిబొడ్డులో ఉన్న రామ మందిరం కు ఉత్సవ విగ్రహాల శోభ సంతరించుకుంది. 300 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ దేవాలయాన్ని నిర్మించిన విషయం తెలిసిందే.ఇటీవల భక్తులు, ఎండోమెంట్ అధికారుల సహకారంతో పునర్నిర్మించారు. శనివారం పట్టణానికి చెందిన భక్తులు ఉత్సవ విగ్రహాలను అందజేశారు. ఈ సంద ర్భంగా గ్రామ పెద్దలు కామిరెడి రాజారెడ్డి మాట్లాడుతూ, రామ మందిరం నందు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శ్రీరామ చంద్రునికి నగరోత్సవం చేసే సమయంలో, ఉత్సవ విగ్రహాలు లేని లోటు నేటితో తీరిందని ఆయన అన్నారు.ఉత్సవ విగ్రహాలను పట్టణ పురవీధులలో ఊరేగించి వేడుకగా రామమందిరంకు తీసుకుని వచ్చి రామ మందిరం నందు ఉంచారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమశ్రేణి ఇంటర్ విద్యార్థినులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర - సత్యవేదు : సత్యవేదు బాబుజూనియర్ కళాశాలలో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులైన ఇంటర్ విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేశారు.శుక్రవారం ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో 121 మంది పరీక్షలు రాయగా 113 మంది ఉత్తీర్ణులైయ్యారు.ఈ నేపథ్యంలో శనివారం బాబు జూనియర్ కళాశాల ప్రాంగణంలో కరస్పాండెంట్ పరంధాం ఆధ్వర్యంలో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులైన పలువురు విద్యార్థినులకు అభినందన సభ జరిగింది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న సత్యవేదు సీఐ దివాకర్ రెడ్డి,ఎంఈఓ రవి బహుమతులను పంపిణీ చేశారు. ఇంటర్మీడియట్కు సంబంధించి సీనియర్ ఎంపీసీ గ్రూపులో 976 మార్కులతో ప్రథమ శ్రేణిలో నిలిచిన విద్యార్థి భాను,జూనియర్ బైపీసీలో 435 మార్కులు సాధించిన విద్యార్థి అశ్వితకు సీఐ దివాకర్ రెడ్డి బహుమతులను అందించారు.దీంతోపాటు సీనియర్ ఎంపీసీ చాందిని, బైపిసి సుమిత్ర, సీనియర్ సిబిసి గ్రూపులో అనూష,జూనియర్ ఎంపీసీ విద్యార్థి అక్షయ తదితరులకు ఎంఈఓ రవితో కలిసి సీఐ దివాకర్ రెడ్డి మెమొంటోలను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు బంగారు బాట కావాలంటే చదువు ముఖ్యమన్నారు.పట్టుదల అంకితభావంతో చదువుకుంటే అనుకున్న లక్ష్యాలను సాధించడం సులువు అన్నారు. ప్రతి విద్యార్థి చదువులో పోటీ తత్వం పెంచుకోవాలన్నారు.పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం వల్ల ఇటు కళాశాలకు,అటు తల్లిద ండ్రులకు గుర్తింపుతో పాటు గౌరవ ప్రతిష్టలు పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పయని, బాలసుబ్రమణ్యం, భాస్కర్,రత్న కుమార్,ప్రసన్న కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించండి

**విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :** సిపిఐ,సిపిఎం నేతలు స్పష్టం చేశారు. శనివారం పుత్తూరులో వామపక్ష పార్టీ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల బరిలో ఉన్న రాజేష్ రెడ్డి తో కలిపి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు సహాయ కార్యదర్శి టి. జనార్ధన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజ్, జనార్ధన్ లు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిపిఐ, సిపిఎం ఇండియా కూటమి లో భాగంగా పరస్పర అంగీకారంతో పోటీ చేస్తున్నాయని రాకేష్ రెడ్డి గెలుపు ద్వారా రాష్ట్రంలో వైసిపి, బిజెపి కూటమికి లకు తగు బుద్ధి చెప్పగలమని పేర్కొన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు, రాష్ట్ర విభజన సందర్భంగా చేసిన వాగ్దానాలు పూర్తిగా విస్మరించి ప్రజలను నట్టేట ముంచారని తెలిపారు. బిజెపి కూటమిలో అంతర్భాగంగా వైసిపి, టిడిపి, జనసేన పనిచేస్తున్నాయని కనుక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ వామపక్షాల అభ్యర్థులను గెలిపించాల్సిన చారిత్రక అవసరం ఉందని వారు పేర్కొన్నారు. కేంద్రంలో నెహ్రూ నుండి మన్మోహన్ సింగ్ వరకు కమ్యూనిస్టుల మద్దతుతో ప్రభుత్వ రంగాన్ని విస్తరించి ప్రజలకు పలు సేవలు చౌకగా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. అయితే నేడు మోడీ ప్రభుత్వం కార్పొరేట్ ,ప్రైవేట్ లకు వాటిని అప్పజెప్పడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం తోపాటు, నిత్యావసర వస్తు ధరలు, పెట్రోల్,డీజిల్ ధరలు విపరీతంగా పెంచేశారని వాపోయారు. రైతు, కార్మిక వ్య తిరేక విధానాలను కొనసాగించడం దళితు లు, బలహీన వర్గాలు, మహిళల పైన దాడులు కొనసాగించడం బిజెపి నైజంగా మారింద న్నారు.మన రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం, రాజధాని లేనిదిగా మార్చడం, పోలవరం పక్కకు పెట్టడం, గాలేరు-నగరి లాంటి ప్రాజెక్టులు గాలిలో దీపంగా మార్చడం, పాడి రైతులకు ?4 సబ్సిడీ ఉత్తుత్తి హామీగా కొనసాగించడం, షుగర్ ఫ్యాక్టరీలనను. మూసివేయడం ,టమోటో, మామిడి రైతులకు గిట్టుబాటు లేకుండా చేయడం వంటి చర్యలతో రాష్ట్ర ప్రభుత్వం పైన పూర్తిగా ప్రజలు వ్యతిరేకత ఉన్నారన్నారు. జాబ్ క్యాలెం డర్, నిరుద్యోగ భృతి ,ఉద్యోగులకు డిఏలు పిఆర్సీ, వంటి.హామీలునీటి మూటలయ్యాయని అన్నారు. అంగన్వాడి, ఆశ ,మున్సిపల్ వర్కర్ల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం గాక ప్రభుత్వం చేతులెత్తే సిందన్నారు .కనుక ఈ ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పి నగిరి నుండి రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి రాకేష్.రెడ్డిమాట్లాడు తూతానుశాసనస భ్యునిగా ఎన్నికైన వెంటనే వామపక్షాల సహకారంతో ప్రజల సమస్యలు నిత్యం పరిష్కారా నికి కృషి చేస్తానని తెలిపారు. విభజన హామీలు ప్రత్యేక హెూదా కోసం ఉద్యమిస్తానని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలో భాగంగా రైతుల రుణమాఫీ, మహిళలకు నెలనెలా ఆర్థిక సహాయం, బస్సుల్లో ఉచిత ప్రయాణం, ?4000 పెన్షన్ పెంచడం, ఉపాధి కూలీలకు రోజుకు ?400 కూలి, రైతుకు పెట్టుబడి సాయం,కెజి నుండి పిజి వరకు ఉచిత విద్య వంటివి అమలు చేస్తామని పేర్కొన్నారు. గాలేరు- నగరి ప్రాజెక్టు కోసం పూర్తి స్థాయి ఉద్యమం చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోదండన్ ,నగిరి సిపిఐ కార్యదర్శి వేలన్ పుత్తూరు కార్యదర్శి మహేష్ ,సిపిఎం కార్యదర్శి వెంకటేష్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల రెడ్డి బస్సు యాత్రను విజయవంతం చేయండి

– కాంగ్రెస్ నాయకులు

**విశాలాంధ్ర - కార్వేటినగరం :** రాష్ట్ర పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి సోమవారం ఉదయం 10.30 గంటలకు కార్వేటినగరంలో బస్సు యాత్ర ప్రారంభం అవుతుందని, అదే విధంగా బహిరంగ సభను విజయవంతం చేయాలని జిడి నెల్లూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపిటిసి లు హాజరై విజయవంతం చేయలని పిలుపునిచ్చారు. కార్వేటినగరం నుంచి పలమనేరు వరకు బస్సు యాత్ర ఉంటుందన్నారు.

## నేడు వైట్ కుప్పంలో రక్తదాన శిబిరం

### రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి: హేమంత్

**విశాలాంధ్ర - వాకాడు :** మాతృభూమి సేవా సమితి ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరం నిర్వహి స్తున్నట్లు మాతృ భూమి సేవా సమితి సభ్యులు హేమంత్ తెలిపారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పూడిరాయిదోరువు పంచాయతీ పరిధిలో గల వైట్ కుప్పం గ్రామంలో మాతృభూమి సేవా సమితి ఆధ్వర్యంలో గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సహాయ సహకారంతో ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యా హ్నం 2 గంటల వరకు జరుగుతుందని ఈ రక్తదాన శిబిరంలో సమాజ శ్రేయస్సును కోరే యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానాన్ని చేసి ఎంతోమందికి ప్రాణదాతలుగా నిలవాలని మాతృభూమి సేవా సమితి సభ్యులు హేమంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వైసీపీ పాలనలో యువతకు తీవ్ర అన్యాయం

### గంజాయికి బానిసై జీవితాలను పాడుచేసుకుంటున్న యువత

### – టీడీపీ యువనేత పులివర్తి వినీల్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : వైసీపీ పాలనలో యువతకు తీవ్ర అన్యాయం జరిందని చంద్రగిరి నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు.శనివారం ఆయన మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని,బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారె ంటీ కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం ,పద్మా వతీపురం పంచాయితీలో పర్యటించారు.ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు .పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం అందక యువత భవిత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అమరావతి నిర్మాణంతో 15 లక్షల ఉద్యోగాల కల్పనకు చంద్రబాబు నాయుడు శ్రీకారం చుడితే వైసీపీ ప్రభుత్వం దాన్ని సున్నా చేసిందన్నారు.టీడీపీ హయాంలో రెండుసార్లు డీఎస్సీ నిర్వహిస్తే, వైసీపీ అధికారంలోకి వచ్చాక ఒక్క టీచర్ ఉద్యోగం కూడా భర్తీ చేయలేదని విమర్శించారు.గత ప్రభుత్వం ప్రతీనెల 6లక్షల మంది నిరుద్యోగ యువతకు రూ.2వేలు చొప్పున నిరుద్యోగ భృతి చెల్లించేదని,వైసీపీ ప్రభుత్వం దాన్ని కూడా రద్దు చేయడం దారుణమన్నారు.చంద్రబాబు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ,కాపు కార్పొరేషన్ల ద్వారా యూత్‌కు సబ్సిడీ బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి కల్పిస్తే,దానిని కూడా రద్దు చేసి ఈ ప్రభుత్వం నిరుద్యోగుల పొట్ట కొట్టిందని చెప్పారు.ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక యువత గంజాయి,డ్రగ్స్,మద్యం బారిన పడి జీవితాలను పాడు చేసుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తప్పదని పులివర్తి వినీల్ అన్నారు.నిరంకుశ,అసమర్థ పాలన తో ప్రజలను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి మహిళలు, యువత ఓట్లతో బుద్ధి చెప్పుతారని అన్నారు.నా తండ్రి పులివర్తి నాని చిన్న తరహా పరిశ్రమలు తీసుకురావడానికి, ఉపాధి అవకాశాలు కల్పించేం దుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. 10 వేల ఉద్యోగ అవకాశాల కల్పనకు వివిధ సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు.అలాగే మహిళలు స్వయం ఉపాధి కోసం టెక్స్ టైల్స్ ఫ్యాక్టరీ ని తీసుకువస్తారని పులివర్తి వినీల్ ధీమా వ్యక్తం చేశారు. తాయిలాలకు స్వస్తి పలికి భవిష్యత్తును బంగారు మయం చేసుకోవ డానికి ఒక్క అవకాశం నా తండ్రి పులివర్తి నాని కి ఇవ్వాలని కోరారు.

### చరిత్రలో నిలిచిపోయేలా

## అభివృద్ధి, సంక్షేమ పాలన

**విశాలాంధ్ర - కార్వేటినగరం:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి, సంక్షేమ పాలన అందించారని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని టీకేఎం పెట గ్రామంలో ఎంపీటీసీ నందిని, ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఐదేళపాలనలో సీఎం జగనన్న చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి చరిత్రలో నిలిచిపో వడం ఖాయమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి చేసి చూపించిన ఘనత జగన న్నకే దక్కుతుందన్నారు.ప్రతి నెల ఒకటవ తేదీన తెల్లవారు జామున తలుపు తట్టి పించన్లు అందించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వ మని చెప్పారు. మండలంలో అభివృద్ధి ఖర్చు, సంక్షేమ పథకాల ఖర్చు కలిపితే రూ. 5 వందల కోట్లకు పైగా ప్రభుత్వం వెచ్చించిందని చెప్పా రు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో 6వందల హామీలిచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనుడు చంద్రబాబేనన్నారు. టీడీపీ పాలనలో జన్మ భూమి కమిటీల పేరుతో టీడీపీ నాయకులకు, కార్యకర్తలకే పథకాలు ఇచ్చారని, గుర్తు చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి వివరిస్తూ, 2024 ఎన్నికల్లో ఫ్యానుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె కళత్తూరు కృపాలక్ష్మిని, ఎంపీ అభ్యర్థి రెడ్డప్పను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ (అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ ధనంజయవర్మ, జిల్లా కోశాధికారి ధనంజయరెడ్డి, టెలీకాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి జగదీష్ రెడ్డి,లోకనాధరెడ్డి, కుప్పారెడ్డి, రంగయ్య, ఏఎంసీ డైరెక్టర్ ఆకుల గోపి,ధర్మరాజ్, శేషాద్రి, రాజారాం మండడి, శ్రీనివాసులు, ఆర్.సుబ్రమణ్యం, వెంకటరత్నం, సాయి. పుత్తూరు థాము, మురగయ్య. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్యుల అభ్యున్నతికి కృషి

### వైసీపీ నాయకులు నాగరాజు

విశాలాంధ్ర - గూడూరు : ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తామని తిరుపతి ఎంపీ, గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ లు తెలిపారు. శుక్రవారం రాత్రి గూడూరు పట్టణం బజారు వీధిలోని జీఎస్. రాయులు కల్యాణ మండపంలో వాయుగండ్ల నాగరాజు ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తిరుపతి ఎంపీ, గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళు ్లగా భావించి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు శ్రమిస్తున్నారని తెలిపారు. ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ వైసీపీ అన్నారు. ఆర్యవైశ్యులు శాంతికాముకులన్నారు. వ్యాపారం, సేవ తప్ప మిగిలిన వ్యవహారాలలో జోక్యం చేసుకోరన్నారు. గూడూరు పట్టణ ప్రధాన సమస్యలు అండర్ బ్రిడ్జి వెడల్పు చేయడం, ఫ్లై ఓవర్ బ్రిడ్జి పూర్తి చేయడం, పట్టణానికి రెండు పూటలా మంచినీరందించడం తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వైసీపీ నాయకులు, ఆర్యవైశ్యుల ప్రతినిధి వాయుగుండ్ల నాగరాజు మాట్లాడుతూ జీఎస్. రాయులు ధాతృత్వంతో గూడూరు పట్టణంలో నిర్మించిన టవర్ క్లాక్ ను కూల్చివేసి నూతన టవర్ క్లాక్ ను కోట్ల రూపాయలు దండి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్మించారన్నారు. అయితే జీఎస్. రాయులు పేరును శిలా ఫలకంలో పొందుప రచకుండా ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేర్లు పెట్టుకోవడం దారుణమ న్నారు. దీంతో పట్టణ ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతిన్నా యన్నారు. మేరిగ మురళీధర్ ఎమ్మెల్యే అయిన వెంటనే టవర్ క్లాక్ పై జీఎస్. రాయులు పేరు లిఖించాలని కోరారు. ఈ సమావేశంలో వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, చేవూరు విజయ్ మోహన్ రెడ్డి, నాసిన నాగులు, బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయ్ కుమార్ రెడ్డి, చోళవరం గిరిబాబు, అన్నం మురళి, వాయుగుండ్ల సుధాకర్,కోటరామారావు,గిరిబాబు,పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఒత్తిళ్లకు తలొగ్గి

# రాజీనామాలు చెయ్యోద్దు

### ఎంతో మంది అవ్వతాతలకు వాలంటీర్లే బిడ్డలు
### - టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి

**విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :** ఎంతో మంది అవ్వతాతలకు వాలంటీర్లే బిడ్డలని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శనివారం తిరుపతి రూరల్ మండలం,రఘునాథ్ రిసార్ట్స్ లోని తమ నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవస్థలో చెడు ఎంత ఉంటుందో.. మంచి కూడా అంతే ఉంటుందని ఆమె అన్నారు.వాలంటీర్స్ ను రాజీనామా చేయాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం ఒత్తిళ్లు చేస్తున్నారని ఆరోపించారు.ఎన్నికల కోసం వాలంటీర్లను బలిపశువులు చేస్తున్నారు. కేవలం రెండు నెలలు మాత్రమే వాలంటీర్లు ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఎలక్షన్ కమిషన్ న్యాయస్థానాన్ని కోరింది. రాజీనామాలు చేయించాలి,ఉద్యోగాలు పోగొట్టాలనే ఉద్దేశం మాత్రం కాదని పులివర్తి సుధారెడ్డి స్పష్టం చేశారు.కేవలం వాలంటీర్లు ద్వారా ఓటర్లను బెదిరించో,బుజ్జగించో ఓట్లు వేయించుకోవాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రయత్నిస్తున్నారని అన్నారు.పోస్ట్ గ్రాడ్యుయేట్, ఇంజనీరింగ్,బిఎడ్ చదివిన వాళ్లు కూడా కుటుంబానికి తోడుగా ఉండేందుకు రూ.5 వేలకే విధుల్లో చేరారన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు మాటలు విని రాజీనామా చేయవద్దని హితవు పలికారు.రూ.5 వేల జీతమైన అధికార పార్టీలో ఉన్నారు కాబట్టే జడ్పీటీసీ, ఎంపీటీసీ ,సర్పంచుల కంటే గౌరవం దక్కుతుందన్నారు. వాళ్ల ఒత్తిళ్లకు తలొగ్గి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మరోసారి స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.10 వేల జీతంతో పాటు గౌరవం ఇస్తుందని భరోసా ఇచ్చారు.దయచేసి వాలం టీర్లు రాజీనామాలు చేయవద్దని పులివర్తి కుటుంబం కోరుకుంటుం దన్నారు. ఎన్నికల అధికారులు చంద్రగిరికి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 6 వేలు గుర్తించారని తెలిపిన పులివర్తి సుధారెడ్డి వాటన్నింటినీ గంప గుత్తగా తన ఖాతాలో వేసుకోవాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రయత్ని స్తున్నారని ఆరోపించారు.

## 17న సీతారాములు కల్యాణం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణం నెహ్రూవీధిలో వెలసిన శ్రీ పట్టాభిరాముల ఆలయంలో ఈ నెల 17వ తేదీ బుధవారం శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారాములు కల్యాణం నిర్వ హించనున్నారు. ఇందులో భాగంగా జరుగుతున్న ఏర్పాట్లను శనివారం ముక్కంటి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు పరిశీలించారు. సీతారాములు కల్యాణం సందర్భంగా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ వేడుకల్లో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కూడా ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఏకాంబరం, ఈఈ నూకరత్నం, ఏఈవో సతీష్ మల్లిక్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేనానిని కలసిన బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** తిరుపతి పర్యటనకు విచ్చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను శనివారం శ్రీకాళహస్తి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎన్టీఏ కూటమి పనితీరు గురించి వివరించారు. కూటమి విజయానికి ఐకమత్యంతో పని చేస్తున్నట్లు చెప్పారు.

## దర్జీల అభ్యున్నతికి కృషి చేస్తాం

### -బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** దర్జీల అభ్యున్నతికి కృషి చేస్తామని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరులో శనివారం దర్జీలతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని దర్జీల సంఘం నేతలు గజమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... దర్జీల సమస్యలు తనకు బాగా తెలుసన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే దర్జీలకు మంచి భవిష్యత్తు ఇస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో దర్జీలు అందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో పోలూరు శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో పలువురు చేరిక

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీలో చేరే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇందులో భాగంగా శనివారం శ్రీకాళహస్తి పట్టణం 30వ వార్డుకు చెందిన రాజేశ్వరి, మునెమ్మ, ఆముద, యం ఆముద, జ్ఞానమ్మ, సుజాతమ్మ, సరస్వ తమ్మ, సుబ్బారెడ్డి, నరసింహులు, సాలమ్మ, కృష్ణవేనమ్మ, దేవి, పచ్చమ్మ, రాము శ్రీనివాసులుతో పాటు సుమారు 40 మంది టీడీపీలో చేరారు. టీడీపీ, జనసే న, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్ని కల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పేటలో జోరందుకున్న తెలుగుదేశ ప్రచారం

**విశాలాంధ్ర - సూళ్లూరుపేట :** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమి అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ శనివారం ఎన్నికల ప్రచారాన్ని పట్టణ పరిధిలోని కోళ్ల మిట్ట నందు ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు పరసా వెంకటరత్నం మాట్లాడుతూ 2024 లో జరుగునున్న సార్వత్రిక ఎన్నికల్లో పట్టణ ప్రజలందరూ మీ పవిత్రమైన ఓట్లను సైకిల్ గుర్తుపై ముద్రించి నెలవల విజయ శ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించి మన తెలుగుదేశం పార్టీ నాయకులు నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవాలని అలాగే మన బిజెపి పార్టీ తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వరప్రసాద్ ను గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడతామని సులూరుపేటను ఎంతో అభివృద్ధి చేస్తామని పరస తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, పట్టణ కార్యదర్శి ఏజీ కిషోర్, లాయర్ సుధాకర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు ఆదినారాయణరెడ్డి, బెజవాడ విజయ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరో నియోజకవర్గంలో

## ఓటు హక్కు ఉన్న అభ్యర్థులు ఆర్వో ధ్రువీకరణ పత్రం సమర్పించాలి

### - సత్యవేడు నియోజకవర్గ ఎన్నికల అధికారి నరసింహులు

**విశాలాంధ్ర-సత్యవేడు:** మరో నియోజకవర్గంలో ఓటు హక్కు ఉండి ఇక్కడ పోటీ చేసే అభ్యర్థులు అక్కడ ఆర్ఓ ధృవీకణ పత్రాన్ని సమర్పించాలని సత్యవేడు నియోజకవర్గ ఎన్నికల అధికారి నరసింహులు స్పష్టం చేశారు.శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయం లో తహసిల్దారు,అసిస్టెంట్ ఎన్నికల అధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నేతలతో సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం ఎన్నికల అధికారి నరసింహులు మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న నియోజకవర్గంలో కాకుండా మరో నియోజవర్గంలో పోటీ చేయాలంటే ఓటు హక్కు ఉన్నట్టు సంబంధిత ఆర్వో ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సి ఉందన్నారు.ఒక్కో అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్ల పత్రలు దాఖలు చేయవచ్చును అన్నారు .గుర్తింపు పొందిన రాష్ట్ర లేదా జాతీయ పార్టీ అభ్యర్థి కోసం అదే నియోజికవార్గంలో ఒక ఓటరు ప్రతిపాదిస్తే సరిపోతుందన్నారు.ఎన్నికలకు సంబంధించిన ఖర్చు కోసం ఒక్కో అభ్యర్థి పేరు మీద వ్యక్తిగత అకౌంట్ తెరవాలన్నారు.ఎస్సీ రిజర్వుడ్ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలు సమయంలో కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలన్నారు.నామినేషన్ దాఖలు చేసే సమయంలో నోటరీ చేసిన అఫిడవిట్ సమర్పించాలన్నారు.నామినేషన్ దాఖల్లో రిటర్నింగ్ అధికారి కార్యాలయం లోపలకి అభ్యర్థి వెంట కేవలం అయిదుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.ఏప్రిల్ 18 నుంచి నామినేషన్ దాఖలు ప్రక్రియ ప్రారంభం అవుతుంది అన్నారు. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు వరకు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. నామినేషన్ చివరి రోజు అర్ధరాత్రి వరకు బీఫామ్ సమర్పించుకోవడానికి అనుమతి ఉంటుందన్నారు.అయితే ఏ,బీ, వ్యక్తుల బిఫామ్ ఫామ్ విషయంలో ఎవరు ముందుగా నామినేషన్ దాఖలు చేస్తారో వారిని పరిగణిస్తామన్నారు. నామినేషన్ దాఖలకు అవసర మైన పత్రాలు,దరఖాస్తులు పూరించడానికి అవసరమైన సహకారాన్ని అభ్యర్థులకు అందిం చడానికి ప్రత్యేకంగా హెల్ప్ డెస్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డిటి రవిచంద్రబాబు, ఎలక్షన్స్ సీనియర్ అసిస్టెంట్ సురేష్, వైఎస్ఆర్సిపి నాయకులు చందు,టిడిపి దిలీప్,బిజెపి మండలాధ్యక్షుడు ముని ప్రతాప్,సిపిఎం మండల కార్యదర్శి రమేష్,కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాలగురవం బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభంలోని మండల స్థాయిలో

## ప్రభంజనం సృష్టించిన బాలికల హైస్కూల్ ప్లస్ కార్వేటినగరం

**విశాలాంధ్ర - కార్వేటినగరం :** కార్వేటినగరం మండలం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ నందు ఇంటర్ ప్రథమ, సంవత్సరం బైపిసి, సి ఇ సి నందు మండల స్థాయిలో మొదటి స్థానం, జిల్లాలో 3వ స్థానంలో నా విద్యార్థులు నిలిచి విజేతనం ఎగరవేశారని తెలియజేయుటకు గర్విస్తున్నాము. బైపిసి లో మందుల స్థాయిలో మధుర మీనాక్షి 403/440 మొదటి స్థానంలో, మీనా 389/440, ద్వితీయ స్థానంలో విజయబావుట ఎగరవేశారు. సీఈసీ నందు రోహిత్ 413/500 చేస్తాను ఉండు విజయ దుందుభి మోగించారు.వీరికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని టి. గాయత్రి దేవి స్వీట్లు బకెలతో అభినందించారు.ఇంతటి ఫలితాలకు కారణమైన ఉపాధ్యాయులను అభినందించారు.

## నేదురుమల్లి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరిన టిడిపి నాయకులు

**విశాలాంధ్ర - వెంకటగిరి :** వెంకటగిరి రూరల్ మండలం ఉప్పలపల్లి, యాతలూరు కలవలపూడి గ్రామ ల నుండి టిడిపి నుంచి వైఎస్ఆర్సిపి లోకి వలసలు కండవ కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపక్ష పార్టీల నుంచి నేతలు, కార్యకర్తలుఆకర్షితులవుతున్నారని, వారు వైఎస్సార్సీపీలో చేరుతున్నారని వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి, తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి చెప్పారు. తెలుగుదేశం పార్టీ నుండి మా పార్టీలో కి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు నేను ఎప్పుడు ఎల్లవేళలా వాళ్లకి అందుబాటులో ఉండి ఎటువంటి సమస్య లేకుండా చూసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి రూరల్ మండల నాయకులు పాల్గొన్నారు.

# రాయలపేటలో టిడిపి నుంచి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర- పెద్దపంజాణి : పెద్దపంజాణి మండలం రాయలపేటకు చెందిన కొంతమంది శనివారం ఎమ్మెల్యే వెంకటే గౌడ్ ఆధ్వర్యంలో టిడిపి నుంచి వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలు చిత్తూర్ బాబు, గంగయ్య,రాం లక్ష్మణ్ కొద్దిరోజుల క్రితం కొన్నిఅనివార్య కారణాల రీత్యా తేదేపా కండువా కప్పుకున్నారు. అక్కడ ఇమడలేమని భావించి శనివారం ఎమ్మెల్యే వెంకటే గౌడ చేత కండువా కప్పుకొని తిరిగి సొంతగూటికి మన వైఎస్సార్ సీపీ లోకి రావడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి మండల ముఖ్య నాయకులు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి గారు వైస్ ఎంపీపీ అంజమ్మ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుపరిపాలన అందిస్తాం: టిడిపి అభ్యర్థి థామస్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలు మెచ్చే సుపరిపాలన అందిస్తామని జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి డా థామస్ అన్నారు.శనివారం మండలంలోని తిరుమలయ్య పంచాయితీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా రాక్షస పాలన పై ప్రజలు విసిగి వేసారి పోయారని అన్నారు.జిడినెల్లూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శంఖుస్థాపన కే పరిమితం అయ్యాయని అన్నారు. ఎమ్మెల్యేగా తనను, అలాగే ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావును సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ అభ్యర్థి పొన్నా యుగంధర్, జిల్లా దాసరి సాధికారిక సమితి అధ్యక్షుడు కోలా జయచంద్ర, మండల అధ్యక్షుడు లోకనాథ రెడ్డి, నడిపి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 15 న జరిగే షర్మిల బస్సు యాత్రను

# విజయవంతం చేయండి:డీసీసీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్

విశాలాంధ్ర - పలమనేరు : ఈ నెల 15 న పలమనేరు లో జరిగే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బస్సు యాత్ర ను విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ పిలుపు ఇచ్చారు. శనివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ కన్వెన్షన్ సెంటర్ లో పలమనేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బివిఎం శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలమనేరు నియోజకవర్గం ను అన్ని విధాలా అభివృద్ధి జరగాలంటే శివశంకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గంగరాజు నాయకులు ఓబుల్ రాజు భువనేశ్వరి గిరిధర్ గుప్త తదితరులు కలిసి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రవీంద్రారెడ్డి, దొరస్వామి నాయుడు ధనుంజయ గౌడు టీఎస్ ఖాదర్బాషా భాస్కర్ రెడ్డి ,ఇనాయతుల్లా, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట, కుంబాభిషేకం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం, మొగరాల గ్రామ పంచాయతీ, కృష్ణాపురంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం విగ్రహ ప్రతిష్ట, మహా కుంబాబి షేకం మహోత్సవ కార్యక్రమం శనివారం వైభవంగా నిర్వహిం చారు. అంకురార్పణం, వాస్తు హోమం, పర్యజ్ఞీకరణ, శిఖరానికి క్షీరాధివాసం, జలాధివాసం, ధాన్యాధివాసం, నవరత్న, ధాతున్యాసాలు చేపట్టారు. శిఖరస్థాపనలో భాగంగా మూర్తిహోమం, మూలమంత్ర హోమాలు, కళాహోమాలు, శాంతి హోమాలు నిర్వహించారు. పూజ కార్యక్రమాలు అనంతరం భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పులివర్తి నాని కుమారుడు పులివర్తి వినీల్ పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు వినీల్కు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ఖర్చు రూ.40 లక్షలకు మించరాదు

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటశివ

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్తి రూ.40 లక్షలకు మించి ఖర్చు చేయరాదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటశివ తెలిపారు .గంగాధర నెల్లూరు తహసిల్దార్ కార్యాలయంలో శనివారం వివిధ రాజకీయ పార్టీ నేతలతో ఎన్నికల నియమ నిబంధనలు గురించి ఆర్వో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ ఫారాల్లో వివరాలు నింపేముందు ఒకటికి రెండు మూడు సార్లు ఆ విషయాలు పూర్తిగా చదివి తర్వాత ఫారంలోని ఖాళీలను నింపాలని కోరారు. తమిళనాడు సరిహద్దులో ఈ నియోజకవర్గ ఉన్నందున ఇక్కడ ప్రజలు వైద్య పరంగా వేలూరులోని సర్వి ,సిఎంసి ఆసుపత్రి వెళ్తుంటారని అలాంటివారు అత్యవసర పరిస్థితుల్లో డబ్బులు తీసుకు వెళ్తుంటే ఎన్నికల టీంలు అధికారులు వారిని ఇబ్బందులు పెట్టకుండా పంపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ చెందినవారు కొన్నాళ్ల క్రితం ఇంటింటికి వచ్చి సీఎం జగన్ రెడ్డి ఫోటో కలిగిన స్టిక్కర్లను అతికించారని ఇప్పటికి తొలగించకుండా అలాగే వదిలి పెట్టారని, అంతే కాకుండా పలుచోట్ల గ్రామాల్లో ప్రభుత్వ ట్యాంకులకు ఇంకా వైసీపీ రంగు కొనసాగించడం ఎంత వరకు న్యాయమని ఆర్వోకి తెలియజేశారు. ఇందుకు ఆర్వో మాట్లాడుతూ రాజకీయ నాయకులు నోటిమాట కాకుండా ఎక్కడెక్కడ ఉందో ఫిర్యాదు అర్జీ రాసి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవి, వివిధ రాజకీయ పార్టీకి చెందిన నేతలు సుధాకర్, మురళి, కాళప్ప, భాస్కర్, యోనా, అధికారులు లోకనాథపిళ్లై, మహేష్, భరణి కుమార్ ,నాగరాజు, భువనేశ్వరి పాల్గొన్నారు.

# ఆరి శంకరయ్య ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 14 వ వార్డు ధర్మాపురం నందు జరిగిన వైఎస్ఆర్సిపి పార్టీకి సంబంధించిన ప్రచార కార్యక్రమంలో మొదటిగా ధర్మాపురంలోని శ్రీ కనకదుర్గమ్మ గుడిలో పూజా కార్యక్రమం నిర్వహించి తదుపరి 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య మరియు ఆ ప్రాంత వైఎస్ఆర్సిపి పార్టీ నాయకత్వ బృందంతో పాటు కలిసి మన రామన్న మన వెంకటగిరి నినాదంతో ప్రతి గడప ప్రతి ఓటరును తమ ఓటును వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని దానికోసం నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మీ ఓటును వేసి మరియు తిరుపతి పార్లమెంటు అభివృద్ధి కొరకు గురుమూర్తికి పవిత్రమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి నాయకులు పోలయ్య బాబు చంటి రవి నారా యణ శ్రీరామ్ రమణమ్మ శ్రీనివాసులు నాయకులు పార్టీ అభిమానులు ఈ ప్రచార కారం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఒకటో వార్డులో వాలికల కిష్టయ్య ప్రచారం

విశాలాంధ్ర- వెంకటగిరి: తిరుపతి జిల్లా వెంకటగిరి మండలం ఒకటవ వార్డు బంగారు పేట నందు ఈరోజు అనగా వైఎస్ఆర్సిపి గెలుపు లక్ష్యంగా ఒకటవ వార్డు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నందు వైఎస్ఆర్సిపి గెలుపే లక్ష్యంగా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లీశ్వ రయ్య, వలికిలి కిష్టయ్య, మేకల లోకనాథం,నల్ల మేకల నాగరాజు తదితరులు వున్నారు.

# వైసీపీ అభ్యర్థి విజయానికి బైక్ ర్యాలీ

## ఎంఆర్సీ రెడ్డి వెల్లడి గూడూరులో భారీ బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు టవర్ క్లాక్ సెంటర్ నుండి శనివారం సాయంత్రం వైసీపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, మురళీధర్, ఎన్నికల పరిశీలకులు ఎంఆర్సీ రెడ్డి హాజరయ్యారు. సుమారు 1500 బైక్ లతో నిర్వహించిన ర్యాలీ టవర్ క్లాక్ సెంటర్, హాస్పిటల్ రోడ్డం, సంగం థియేటర్, గాంధీబొమ్మ, బజారువీధి, సాధుపేట, బనిగిసాసెబ్ పేటల మీదుగా రెండవ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ గూడూరులో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ మేరిగ మురళీధర్ గెలుపుకు నాంది అన్నారు. వైసీపీని గెలిపించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. గూడూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఎంఆర్సీ. రెడ్డి మాట్లాడుతూ ఎన్ని జెండాలు కలిసినా చివరకు గెలుపు వైసీపీదేనన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 175 ఎమ్మెల్యే, 25 ఎంపీ సీట్లు గెలిచి జగనన్న సరికొత్త రికార్డు నెలకొల్పనున్నారని చెప్పారు. వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ చేవూరు విజయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంచి నాయకుడు, మంచి ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని కోరారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ వైస్ పర్సన్ పొణకా దేవసేనమ్మ మాట్లాడుతూ 20 నుండి 70 ఏళ్ల వయసు వరకు ఈ బైక్ ర్యాలీలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ ర్యాలీలో ఎల్లసిరి గోపాల్ రెడ్డి, ద్దల నరేంద్ర రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, సునీల్ రెడ్డి, జహీర్, హాషిం, జలీల్, రఫీ, అల్తాఫ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోహిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

విశాలాంధ్ర - పాకాల : మే నెల 13వ తేదీ జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని చంద్రగిరి నియోజకవర్గ వైకాపా అభ్యర్థి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి తెలిపారు. శనివారం పాకాల మండలంలోని ఐరంగారిపల్లి గ్రామపంచాయితీలో ధ్యానేష్ రెడ్డి ఆధ్వర్యంలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఐరం గారి పల్లి , శ్రీనివాస నగర్ ,ముద్దలపల్లి , పాలినేని వారి పల్లెలలో ఇంటింటికివెళ్లి వైకాపా పాలనలో జరిగిన అభివృద్ధి ,అందిన సంక్షేమ పథకాల ను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవస్థాన ప్రతిష్టాపనలో అమరనాథ రెడ్డి

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండలం లోని నాగిరెడ్డి పల్లి పంచాయతీ తిరుమల కొండయ్య గారి పల్లిలో శ్రీ సీతా రాముల దేవస్థాన ప్రతిష్టాపన శనివారం ఘనంగా నిర్వహించారు ఈ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి అమరనాథ రెడ్డి హాజరయ్యారు ఆలయంలో స్వామివార్లను దర్శించుకొని పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి మంగళ హారతులు తీసుకున్నారు అనంతరం స్వామి వారి ఆశీర్వాదాలు తమకు ప్రజలకు ఎల్లవేళలా ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు అనంతరం ఆలయ అర్చకులు ఆయన్ను సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు అదేవిధంగా గ్రామస్తులు సైతం ఆయనకు ఘన స్వాగతం పలికారు సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు

# 20 లీటర్లు నాటుసారా స్వాధీనం-ఇద్దరి అరెస్టు:సిఐ

విశాలాంధ్ర - వి.కోట: శనివారం మండలం లోని ముదరదొడ్డి పంచాయతీ, నడమంత్రం గ్రామంలో నాటుసారా అమ్ముతున్నారనే సమాచారంతో సిఐ ఎస్.లింగప్ప నడమంత్రం గ్రామంలోని స్థావరాలకి వెళ్లి పరిశీలించగా గ్రామానికి చెందిన ఎం.శివకుమార్, పంద్యాల మడుగు పంచాయితీ, మొట్లవంక గ్రామానికి బి.రవీంద్ర నాయక్ ఏ కిషోర్ నాయక్,( 35) లను అదుపులోకి తీసుకొని వారివద్ద ప్లాస్టిక్ క్యాను లో ఉంచిన 20 లీటర్ల నాటుసారా ను స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. అనంతరం వారిద్దరిపై ఎక్సైజ్ కేసు గా నమోదు చేసి రిమాండ్ నిమిత్తం పంపించినట్లు తెలిపారు.

# ఎన్నికల నిర్వహణలో సెక్టర్ ఆఫీసర్ల పాత్ర కీలకం

**- చిత్తూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జేసీ శ్రీనివాసులు**

విశాలాంధ్ర -చిత్తూరు : సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో సెక్టర్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్ల పాత్ర ఎంతో కీలకమని చిత్తూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జేసీ పి. శ్రీనివాసులు చెప్పారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియోజకవర్గ పరిధిలోని సెక్టార్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, మాస్టర్ ట్రైనర్లకు శనివారం నగర పాలక కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో ఏఆర్వో కమిషనర్ అరుణ, ఆర్డీవో చిన్నయ్య, పలమనేరు ఆర్డీవో మనోజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, జెసీ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణ, కోడ్ అమలు, పోలింగ్ రోజు నిర్వహిం చాల్సిన విధులపై అవగాహన పెంచుకోవాలన్నారు. సెక్టార్ అధికారులు రానున్న నెలరోజుల పాటు పూర్తిగా ఎన్నికల విధులపై దృష్టి సారించాలన్నారు. కేటాయించిన పోలింగ్ కేంద్రాలను ప్రతిరోజు పరిశీలించాలన్నారు. కేంద్రం పరిధిలోని అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకోని కమ్యూనికేషన్ ప్లాన్ ను పక్కగా అమలు చేయాలన్నారు. పోలింగ్ రోజున ఎలాంటి సమస్యలు తలెత్తుతాయి? శాంతి భద్రత సమస్యలు, ఈవీఎం సమస్యలు, పోలింగ్ సిబ్బందిని సమన్వయం చేసుకోవడంపై ఉదాహరణలతో వివరించారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దన్నారు. పోలింగ్ రోజున సమర్పించాల్సిన రిపోర్టులపై అవగాహన పెంచుకోవాలన్నారు. సెక్టార్ అధికారులు పీవో, ఏపీఓల హ్యాండ్ పుస్తకాలను చదివి అవగాహన పెంచుకోవాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీప్యాట్ ఎలా పని చేస్తాయి, వాటిని ఎలా ఆపరేట్ చేయాలి, వాటిని అనుసంధానించే విధానం, తలెత్తే సమస్యలు, వాటిని ఎలా సరిచేయాలి అనే అంశాలను మాస్టర్ ట్రైనర్ సౌందర్ రాజన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పోలింగ్ రోజు పర్యవేక్షించాల్సిన అంశాలు, సమర్పించాల్సిన రిపోర్టులు, రిసెప్షన్ సెంటర్, రిసీవింగ్ సెంటర్ల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేస్తా

**- చిత్తూరు టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్**

విశాలాంధ్ర -చిత్తూరు: వచ్చే ఎన్నికల్లో ప్రజల తన విజయానికి కృషి చేయాలని చిత్తూరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థి గిరిజాల జగన్మోహన్ తెలిపారు. శనివారం చిత్తూరు మండలంలోని

నాయని చెరువు పెద్ద శెట్టిపల్లి తోప్పతిపల్లి .. తుమ్మిందా పాలెం. గ్రామపంచాయతీలో బిజెపి జనసేన టిడిపి కార్యకర్తలు కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన ఎన్నికల మేనిఫెస్టో గురించి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి వివరించారు. ఈ సందర్భంగా చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై ఎంపీ అభ్యర్థికి దగ్గు మల్ల ప్రసాద్ రావు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గురజాల జగన్మోహన్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థించారు అదేవిధంగా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసి. రాష్ట్ర ప్రభుత్వం 20 సంవత్సరాలు వెనుక వెళ్లిందని. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పూర్తి గా విఫలమైందని ఆరోపించారు. పేదలకు చంద్రబాబు ప్రభుత్వము వచ్చిన వెంటనే పెన్షన్ 4000 రూపాయలు ఇస్తారని మహిళలకు మూడు సిలిండర్ సంవత్సరానికి ఉచితంగా ఇస్తారని యువతకు నిరుద్యోగ భృతిగా మూడు వేల రూపాయలు అందజేస్తారని. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం అమలు చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు టిడిపి నేతలు చంద్రప్రకాష్ ,మోహన్ రాజ్ ,శశికిర్ బాబు, రఘు ,రాజేంద్ర, జనసేన నేత యశ్వంత్ పలువురు టిడిపి బిజెపి జనసేన నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు .

# అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత వైసిపిదే

**- చిత్తూరు వైసిపి అభ్యర్థి విజయానంద రెడ్డి**

విశాలాంధ్ర -చిత్తూరు: అన్ని వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వాన్ని దేనిని చిత్తూర్ వైసిపి అసెంబ్లీ అభ్యర్థి విజయానంద రెడ్డి తెలిపారు. శనివారం చిత్తూరు నగరంలోని 48వ డివిజన్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా కులాలు మతాలు పార్టీలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించారన్నారు. తిరిగి ప్రజా సంక్షేమ కావాలంటే వైసిపి పార్టీ అధికారంలోకి రావాల్సి ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తన విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు అపోజి కన్నా తదితరులు పాల్గొన్నారు.

# భాషే జాతికి ప్రాణం

**మన తెలుగును మనం కాపాడుకుందాం**

విశాలాంధ్ర - తిరుపతి: తెలుగు భాషోద్యమ సమితి 20 వ వార్షికోత్సవం శనివారం తిరుపతి నగరంలోని సింధూరి పార్కు హోటల్ సమావేశ మందిరంలో సమితి అధ్యక్షురాలు గంగవరపు శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగు భాషా పరిరక్షకులు స.వెం.రమేష్ మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాల వారు వారి భాషలను ప్రేమించినట్లు, అభివృద్ధి చేస్తున్నట్లు తెలుగు వారిగా మన భాషను మనం గౌరవించుకోక పోవడం దౌర్భాగ్యమన్నారు. తెలుగు భాషోద్యమ సమితి గత 20 సంవత్సరాలుగా భాషాభివృద్ధి కోసం ఎన్నో నిరసనలు, దీక్షలు, ధర్నాలు ఉద్యమాలు చేసి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భాష కోసం తిరుపతి వేదికగా నిర్వహించడం జరిగిందని అధ్యక్ష, కార్యదర్శులు గంగవరపు శ్రీదేవి, టెంకాయల దామోదరం అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన మలేషియా దేశంలోని తెలుగు వారైన వెలగ అప్పలనాయుడు మాట్లాడుతూ మలేషియాలో ఉన్న తెలుగు వారందరి పిల్లలకు తెలుగు నేర్పిస్తున్నామన్నారు. తెలుగు భాష కోసం అక్కడి ప్రభుత్వం సహకరిస్తుందని, ఎందరో పిల్లలకు భవితను ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో భాషోద్యమ సమితి వ్యవస్థాపకులు డాక్టర్ సాకం నాగరాజ, సభ్యులు తమటం రామచంద్రారెడ్డి, పేరూరు బాలసుబ్రమణ్యం, కసిరెడ్డి లలితమ్మ, కృష్ణవేణి, సుభద్ర, ఆకుల మల్లేశ్వరరావు, కలువగుంట రామమూర్తి, రమేష్,మునిసిద్ధారెడ్డిలతో పాటు సాహితీ సంస్థల ప్రతినిధులు గార్లపాటి దామోదర నాయుడు, మన్నవ గంగాధర ప్రసాద్, యువశ్రీ మురళి, ప్రొఫెసర్ సుభాషిణి, ప్రొఫెసర్ యువశ్రీ, చిత్రకారిణి కిరణ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 'కాప్' మూవీ ట్రైలర్ విడుదల

**సమాజానికి సందేశమే " కాప్ " చిత్రం**

**- డైరెక్టర్ సోముసుందరం**

**విశాలాంధ్ర - తిరుపతి:** మంచి యాక్షన్ చిత్రాలను రూపొందించిన డైరెక్టర్ సోముసుందరం తన ఖాతాలో కొత్త కోణంలో నిర్మించే సినిమాను రూపొందిస్తున్నారు. శత్రుపురం, మన్యం రాజు చిత్రాలు ప్రేక్షకుల ఆదరణను పొందాయి. ఎన్నికల హడావిడి ముగియగానే సమాజానికి " కాప్ " సందేశం ద్వారా అందియనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ లాంచ్ శనివారం కరకంబాడీ మార్గంలోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో అట్టహాసంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రముఖ నటుడు రవిశంకర్ ప్రధాన పాత్ర పోషిస్తున్న కాప్ సినిమాలో నిఖిల్, రాజశేఖర్, తేజ కథానాయకులుగా నటిస్తున్నారని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు. స్వశ్రీ క్రియేషన్స్- వాయుపుత్ర ఆర్ట్స్ బ్యానర్స్ పై యువ వ్యాపార వేత్త మాధవన్ సురేష్ నిర్మిస్తోన్న "కాప్" పొలిటికల్ సెటైర్స్ తో పాటు కమర్షియల్ ఎంటర్ టైనర్ గా సమాజానికి ఉపయోగపడే ఒక మంచి సందేసాన్ని ఇస్తూ అందర్నీ ఆలోచింపజేసేవిధంగా తెరకెక్కించామన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్వీసీఈలో చదివి అంచెలంచెలుగా ఎదిగి నేడు సినిమాను చిత్రీకరించే స్థాయికి మాధవన్ సురేష్ ఎదగడం గర్వంగా ఉందన్నారు. అలానే ఈ చిత్రంలో నటించిన నితిన్ మా కళాశాల విధ్యార్తే కావడం సంతోషంగా ఉందన్నారు. కాప్ ట్రైలర్ బాగుందని, తిరుపతిలో ఉన్న ఆర్టిస్టులకు అవకాశాలు కల్పిస్తూ చిత్రం తీయడం మంచి పరిణామన్నారు. చిత్ర దర్శకుడు సోముసుందరం మట్లాడుతూ శత్రుపురం, మన్యంరాజు, చిత్రాల తర్వాత డైరక్ట్ చేస్తున్న మూడవ చిత్రం కాప్ అన్నారు. కథాంశం నచ్చి నిర్మాత మాధవన్ సురేష్ ఈ సినిమా తీయడానికి ముందుకు వచ్చారన్నారు. కాప్ చిత్ర సమర్పకురాలు రాధా సురేష్ మాట్లాడుతూ మూడేళ్లుగా డైరక్టర్ సోముతో ట్రావెల్ అవుతున్నానని, సోము కథ చెప్పగానే బాగా నచ్చిందన్నారు. నిర్మాత కోసం ఎదురు చూస్తున్న తరుణంలో మా అబ్బా యి మాధ వన్ సురేష్ ముందుకు వచ్చాడన్నారు. ఈ ట్రైలర్ విడుదల కార్యక్రమంలో నటులు హరీష్ రాయ్, క్రేన్ మనో హర్, జయ చంద్ర,సంగీత దర్శకుడు మిలన్ జోషి,ఫైట్ మాస్టర్ సింగిల్,సహ నిర్మాత పుష్పలత,కెమెరా అల్లికట్టి, ఎడిటర్ వెంకటేష్, కొరియోగ్రాఫర్ పవన్ విక్కీపిఆర్ఓ సురేష్ పాల్గొన్నారు.

# శ్రీవారిమెట్టు మార్గంలో పోటెత్తిన భక్తులు

**- రికార్డు స్థాయిలో తరలివస్తున్న భక్తులు**

**విశాలాంధ్ర - చంద్రగిరి:** వేసవి కాలం, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదల అయిన నేపథ్యంలో శనివారం రికార్డు స్థాయిలో శ్రీవారి మెట్టు మార్గంలో భక్తులు పోటెత్తారు. కరోనా కు ముందు రోజుకు 6 వేల టిక్కెట్లు పంపిణీ చేసిన టిటిడి ప్రస్తుతం 3 వేల టిక్కెట్లు మాత్రమే పంపిణీ చేస్తున్నారు. గతంలో 1200వ మెట్టు దగ్గర టోకెన్లుకు స్టాంపింగ్ వేస్తూ వచ్చిన టీడీపీ సిబ్బంది స్టాంపింగ్ తీసేయడంతో టాక్సీ జీబు డ్రైవర్లు పండుగ చేసుకుంటున్నారు. టైమ్ స్లాట్ టోకెన్లు తీసుకుని భక్తులు జీపులు, టాక్సీ, కార్లలో తిరుమలకు చేరుకుంటున్నారు. విజిలెన్స్ అధికారులు పట్టించుకోవడం లేదని భక్తులు ఆవేదన చెందుతున్నారు. స్టాంపింగ్ సిస్టమ్ ను పునరుద్ధరించి కాలినడక వెళ్లే భక్తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.